# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




ఉగాది
కార్యక్రమం
ఏప్రిల్ 15, 1989
at 5P.M
AT
FRANKLIN HIGH
SCHOOL
SOMERSET, NJ
DETAILS: P.5.

ఉగాది.
సంగీత ధ్వని
శ్రీ నారాయణరెడ్డి
గారికి సన్మానం
'కళాప్రపూర్ణ' 'ఆంధ్ర* నాట్యం
కే. శివప్రసాద్ *
బాల పాటకచ్చేరి
* Expected.

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

MARCH 1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్యపత్రిక

సంపుటి: 6 మార్చి 1989 సంచిక: 3

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

1650 Ohio Avenue, North Brunswick, NJ 08902

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


<u>మా మాట</u>: ఏప్రిల్ 15, 1989 న ఉగాది కార్యక్రమంలో భారత దేశంనుండి పేరెన్నిక గన్న కవివరేణ్యులు, డా. నారాయణ రెడ్డిగారు, కళాకారులు శ్రీశివప్రసాద్ కళాకృష్ణలు రావడం ఎంతో ముదావహం. ఈ సమయం లో స్థానిక కళాకారులు భక్తిరస గీతములు పాడడం మరో నూతన ప్రక్రియ. ఇలాగే ముందు ముందు వినూత్నమైన తరహాలలో కార్యక్రమములను రూపొందించవలెనని కోరిక. ఇందుకు మీ సహాయ సంపత్తులు సంపూర్తిగా అవసరం. మీ సలహాలు కూడా మాకు కావాలి. మీ మీ పరిచయస్థులకు మన కార్యక్రమములను గురించి చెప్పి తీసుకరండి. తెలుగు బావుటాను ఎగుర వేయించడంలో సహాయ పడండి.

తెలుగు కళామతల్లికి
జై జైలతో

— కె. ర —

<u>విషయ సూచిక</u>:


1. మా మాట ........ 2
2. మధుర తరంగాలు .. కథ ... పసిమిరెడ్డి సువర్ణ ........ 3
3. ఉగాది సంరంభం ........ 5
4. CONSTANT REMEMBRANCE ... M.V.N CHARYA ........ 7
5. త్యాగరాజ కీర్తనలు ... సత్యరామశివప్రసాద్ ........ 7
6. 20 QUESTIONS of THE MONTH .... KV RAO ........ 9
7. రాజసం .. కథ ... డి. శివరామ్ శాస్త్రి ........ 10
8. సినీలి మింగలం .. కథ ... ఉదయశంకర్ ........ 11, 12, 13
9. "సన్నుతి" - కావ్యసమీక్ష ... ఈశ్వర వేణుగోపాల్ ........ 15
10. మూర్ఖున్నపాలు .... కథ .. కె. ఎన్. వై. పతంజలి ........ 16
11. మధు కైటభులు .. ప్రయాగ రామకృష్ణ ........ 17
12. సినీజ్యోతి ........ 18, 19
13. గిరీశం పునరాగమనం .. నాటిక .. మరువాడ రాజేశ్వరరావు ... 2, 22, 23
14. భక్త శబరి ... కథ .. బంగారు సరోజినీదేవి ........ 25
15. అమెరికా సామెతలు .. లీల ........ 25
16. ప్లాటు దారికింది ... కథ ... గొల్లి ఉమాదేవి ........ 27
17. SHORT STORY COMPETITIONS ........ 27
18. MATRIMONIALS ........ 29
19. GITA DISCOURSES ........ 29
20. శోభ ... కథ ........ 30, 31
21. నక్క - ద్రాక్ష పళ్ళు ... కథ ... రావి కొండలరావు ........ 30, 31
22. విల్లు భళే వేసినప్పుడు .. గేయం .. కొండేపూడి నిర్మల ........ 31
23. వాసంత సమీరం .. గేయం .. పైడిపాల ........ 31
24. వంట - వార్పు ........ 33
25. మార్పు .. కథ .. పుప్పాల సత్యనారాయణ ........ 33
26. హంసరచన .. ఇల్లాలిముచ్చట్లు .... పురాణం సీత ........ 34
27. 20 QUESTIONS .. ANSWERS ........ 35
28. QUESTION OF THE MONTH ... KV RAO ........ 35


— యావజ్జీవ సభ్యత్వము తీసుకోండి —.


<u>EDITORIAL COMMITTEE:</u> Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



*Ad Donations: Cover Pages: \$400, Full Page: \$300, ½ Page: \$175, ¼ Page: \$100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS......*



రాధాకృష్ణులు:
టి. సాయికృష్ణ
— : హైదరాబాదు : —



The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

# తెలుగు కళా సమితి
సగర్వంగా సమర్పించు
# ఉగాది సంరంభం

ఏప్రిల్ 15, 1989, శనివారం, సాయంత్రం 5 గంటలకు
ఫ్రాంక్లిన్ హైస్కూల్, హామిల్టన్ స్ట్రీట్ & ఫ్రాంక్లిన్ బులెవార్డ్
సమర్‌సెట్, ఫ్రాంక్లిన్ టౌన్‌షిప్, న్యూ జెర్సీ స్టేట్.

కార్యక్రమం: 5.00 నుండి 6.55 వరకు :- విందు#
7.00 నుండి : సాంస్కృతిక కార్యక్రమము

1. ప్రార్థన
2. అధ్యక్షుని స్వాగతపలుకులు
3. రసధుని: భక్తిరస గీత కార్యక్రమము
కళాకారులు: శ్రీమతులు శ్రీదేవి చారి, నిర్మలా పరంజ్యోతి, ప్రభ రఘునాథ్, ఉషా సాతలూరి, అపర్ణ సూరంపూడి. కుమారి ఉష రఘునాథ్; వీణ: శ్రీమతులు కల్పకం రావు కొత్తమాసు, అంబరావు; సింథసైజర్: శ్రీ కే. వి. ఆర్. చారి తబలా: చి॥ ప్రశాంత్ కొచ్చెర్లకోట; మృదంగం:
4: సన్మానం: పద్మశ్రీ డా. సి. నారాయణరెడ్డి
(కే.వి.రావు-జ్యోతి రావు అవార్డు బహూకరణ)
*5. నవజనార్దన పారిజాతం (ఆంధ్ర లాస్య నృత్యం)
శ్రీ కళాకృష్ణ - హైద్రాబాద్ - నటరాజ రామకృష్ణ శిష్యులైయున్నారు.
*6. విజిల్ సంగీత కచ్చేరి: శ్రీ కే. శివప్రసాద్
వయొలిన్: శ్రీ పేరి శ్రీరామమూర్తి, మృదంగం: శ్రీ ధూళిపాళ సాయిరాం, తబలా: శ్రీ ముక్కు శ్రీనివాసరావు - హైదరాబాద్ బృందం

విరాళం: పెద్దలు (సభ్యులు) $6, (సభ్యేతరులు) $8,
పిల్లలు (12లోపల) $3, ( " ) $4.

# సరిగ్గా 7 గంటలకంతా కేఫెటేరియా తలుపులు మూసి వేయబడును.
* ఈ పత్రిక అచ్చువేయు సమయానికి ఈ కళాకారుల వీసా విషయం తెలియలేదు. ఒకవేళ వా రాలేకపోయిన యెడల ఈ సమయములో ఒక ప్రత్యేక నృత్య కార్యక్రమము వుంటుంది. ఏ విషయమూ త్వరలో తెలుపుతాము

**PLEASE NOTE CHANGES IN VENUE & DATE**

**TELUGU FINE ARTS SOCIETY**
proudly presents
************************
**u g a d i celebrations**
************************

APRIL 15, 1989, SATURDAY EVENING AT 5.00 PM
AT **Franklin High School, Hamilton St. & Franklin Blvd. Somerset, Franklin Township, NJ**

PROGRAM: 5.00 - 6.55 PM DINNER#
7.00 PM - CULTURAL PROGRAM

1. Prayer
2. President's Welcome
3. **RASADHUNI - DEVOTIONAL SONGS**
By: Srimathis: Sridevi Chary, Nirmala Paramjyoti, Prabha Raghunath, Usha Sataluri Aparna Surampudi. Kumari Usha Raghunath
Veena: Srimathis Kalpakam Rao Kothamasu, Amba Rao, Synthesizer: Sri K.V.R. Chary, Tabla: Mr. Prasant Kocherlakota, Mridangam:

4. **Felicitation: Padmasri Dr. C. Narayana Reddy**
(Presentation of K.V.RAo-Jyothi Rao Award)
5. **Navajanardhana Parijatham (Andhra Natyam)**°
**SRI KALAKRISHNA - HYDERABAD**
6. **Whistle Concert: Sri K. Siva Prasad**°
Violin: Sri Peri Sriramamurthy, Mridangam: Sri Dhulipala Sairam, Tabla: Sri Mukku Srinivasa Rao _ Hyderabad Troupe.

Donation: Adults (Members) $6, (Non-members) $8
Children, <12 yrs $3, ( " ) $4

# We Close the Cafeteria Doors by 7.00 PM exactly.
° At the time of this magazine went to press, the visa status of these artistes are not finalized. If they cannot come by any chance other arrangements to have a special dance program are being made. We will inform you in due course.

%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%

**DIRECTIONS TO FRANKLIN HIGH SCHOOL**FROM 287 NORTH OR SOUTH** take Route 527 South (Easton Ave.) towards New Brunswick. At 8th light (2nd light after Rutgers Plaza) right onto Franklin Blvd. 2nd light right onto to Hamilton Street. 2nd street on the right is Franklin High School Ent. ***FROM ROUTE 18 NORTH OR SOUTH** take exit for Route 27 South towards Princeton in New Brunswick. Approx. 5 miles right onto Franklin Blvd. (TL after Park-Ride Lot in Somerset). Next light left onto Hamilton Street. 2nd street on right is Franklin High School Ent. **FROM ROUTE 27 N.** Next light after the Shop-rite Traffic Light in North Brunswick, make a left onto Franklin Blvd. Next light left onto Hamilton Street. 2nd Street on right is Franklin High Sch. Ent. **FROM NJTP** Exit 9 to Route 18 North***FROM ROUTE 1 NORTH OR SOUTH** to Route 18 North*, **GARDEN STATE PARKWAY SOUTH TO EXIT 130 TO ROUTE 1 SOUTH TO 287 NORTH**, FROM NEW YORK 278 WEST TO VERRAZANO - NARROWS BRIDGE TO ROUTE 440 SOUTH TO OUTERBRIDGE CROSSING TO ROUTE 287 NORTH****
*, ** FOLLOW ABOVE DIRECTIONS FOR ROUTES 18 NORTH* AND 287 NORTH**.

%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%%

**ఆహ్వానము**: ఉగాదికి డా. సి. నారాయణరెడ్డి గారి ఆగమన సందర్భమున సాహితీ కళాకారుల సమ్మేళనము ఏర్పాటు చేద్దామని ఉవ్విళ్లూరుతున్నాము. ఈ కార్యక్రమమునకు ప్రత్యేకంగా మీ రచనలు, కవితలు, చిత్రాలు పంపి, ప్రోత్సహించండి: వివరములకు: డా. M.D.N. రావు: (201) 627-8245/8491, డా. K. రఘునాథ్: (201) 463-0876, శ్రీమతి ఇందిరా కొల్లి: ( ) 357-1196, శ్రీ మహేష్ సలాడి: (718) 458-6290

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21®

MLS

ANN CAIAZZO REALTY, INC.
1525 HIGHWAY 1 SOUTH
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

* Buying a home
* Selling a home
* Commercial and Investment Property
* Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M
(201) 227-3564

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

# Constant Remembrance

– M.V.N. CHARYA
KEASBEY, NJ

Through these columns I would like to discuss the importance or usefulness of the stories of Prahlada, Kulasekhara and the like for our personal liberation or deliverance .

If we carefully read Mukundamala , we see an appeal by Kulasekhara to the lord Almighty, that he may not forget Him even for a second. At a latter stage he says that he is always worshipping Him, and that he always remembers Him etc.

In the life of Prahlada we can find the similar things. In Bhagavatham, it is said that Prahlada is in Constant remembrance of the Lord. In his beautiful and figurative poetry, Bhakta Potana says that Prahlada has been in the remembrance of the Almighty all the time, whatever may be the activities he is involved in. While eating, drinking, talking, playing, walking, in short at all times, in all actions he has been in remembrance of God.

Reading these literatures, knowing the spiritual conditions therein can show us directions or rather tell us what we can become. I am writing this because most of us have an idea that reading and listening to these things itself is enough to liberate us.

I am sure that chanting *slotras*, reading scriptures and listening to discourses on these matters can if at all, tell us of the possibilities that exist. If a person wants to lose weight he or she knows very well that reading about a diet programme or listening to the story of a person who lost weight does not alone help. By reading (auto)biographies of millionaires we are not going to become millionaires. The act of reading road maps does not take us anywhere. When we can accept these things in our day to day life, which in most cases is unfortunately restricted to materialistic pursuits except a few minutes of some sort of ritualistic worship consisting of some chantings, is it not logical to accept this in matters spiritual too?

These stories do not say that Prahlada became what he became by simply chanting some stotras or by reading other Bhaktas stories . Nor is it the case with Kulasekhara or any other saintly person.

The books on them or the *slotras* they wrote speak very clearly about the fact that they are immersed in the thought of God all the time; in other words, they were in constant remembrance of God.

If we have to be liberated, we have to experience these spiritual conditions ourselves. A statement of fundamental truth 'read and enjoy; do and feel' is very apt especially in spiritual matters.

Now, let those of us who do these chantings or reading or attending discourses question ourselves as to whether we are in remembrance of God at least during the time we do these things, leave alone the rest of the day. Let us not simply spend time in the name of religion or God just for the sake of doing it. In all our material pursuits we strive to achieve the best results possible through the best possible means be it education, marriage , job or anything else. Likewise, let our efforts on the spiritual side be sincere. May God be with us in our endeavours.

---

## త్యాగరాజ కీర్తనలు 1

దేశితోడి రాగము – ఆదితాళము

పల్లవి ॥ రూకలు పది వేలున్న చేరెడు–నూకలు గతిగాని ఓ మనసా ॥రూకలు॥
అనుపల్లవి ॥ కోకలు వెయ్యున్న కట్టుకొనుటకొక టేగాని ఓ మనసా ॥రూకలు॥
చరణం ॥ ఊరేలిన తాపండుట మూడు మూరతావుగాని
నూరు భక్షణములబ్బిన నోటి కంతగాని
ఏరునిండి పారిన పాత్రకు తగు– నీరు వచ్చుగాని
సారతరుని హరిని త్యాగరాజ– నన్నుతుని మరవకే మనసా ॥రూకలు॥

అత్యాశతో ఎంత సంపాదించినా దానిని అనుభవించేందుకు అవధి అనేది ఉంది. పదివేల రూపాయలున్నా మనిషి తినేది పట్టెడన్నం మాత్రమే. బీరువాలో వెయ్యి చీరలు దాచి పెట్టుకున్నా ఒక్కొక్కసారి కట్టుకోగలిగింది ఒక్క చీర మాత్రమే. ఎంతటి గ్రామాధికారైనా పడుకొనేది మూడుమూరల జాగాలోనే. విస్తర్లో ఎన్ని ఉన్నా మనిషి తినగలిగినది తన నోట్లోవెళ్ళేటంత మాత్రమే. కాలువనిండా నీళ్ళున్నా మనం పట్టుకెళ్ళిన పాత్రలో పట్టే నీళ్ళుమాత్రమే మనకి ప్రాప్తం.

మనిషికి కావలసిన దానికంటే ఎక్కువ ఉండడం వలన అనర్థం. అశాంతి ఏర్పడుతాయేగాని సుఖం ఎక్కువ కాదు. ఎంత ప్రాప్తమో మనకి అంతే దక్కుతుంది. ఉన్నదాంట్లో సరిపుచ్చుకుని బ్రతకడంలో ఆనందం ఉంది. ఆలా తృప్తిగా బతుకుతూ దైవధ్యానంలో నిమగ్నమై ఉండడం మంచిదనే హిత వాక్యాన్ని చెపుతున్నాడు. త్యాగరాజు.

మన ఋషులే కాకుండా ఎంతోమంది పాశ్చాత్య దేశాల మేధావులు కూడా నిరాడంబర జీవనం ఉత్కృష్ట చింతనం [Simple living and high thinking] ప్రాతి పదికగా జీవించి లోకానికి ఉపకారం చేశారు. "లక్షాధికారైన లవణమన్నమె గాని మెరుగు బంగారంబు మ్రింగబోడు-" అని నృసింహ శతకంలోని ఓ పద్యం చెపుతోంది. ఇలాంటి వెన్నో చదివీ, వినీకూడా సగటు మానవుడు అందని పండ్లకు అర్రులు చాస్తూనే ఉన్నాడు, ఎగురుతూ, పడుతూనే ఉన్నాడు,
[దేశితోడి రాగంలో పాడాలంటే 8వ మేళకర్త హనుమత్తోడి రాగంలో పంచమ స్వరాన్ని విడిచి పెట్టాలి]

అఠాణా రాగము – జంపె తాళము

పల్లవి ॥ అనుపమ గుణాంబుధీ యని నిన్ను
నెరనమ్మి అనుసరించిన వాడనై తి ॥అనుపమ॥
అనుపల్లవి ॥ మనుపకె యున్నావు మనవతీ వ్రాసి మే
ననుప మాకెవరు వినుమా దయరానీ ॥అనుపమ॥
చరణాలు ॥ జనక జామాతవై జనకజామాతవై
జనక ! జాలము చాలు చాలును హరీ ॥అనుపమ॥
కనక పట ధర నను కనకపటమేల? తను
కనక పఠనము చేతుగాని పూని ॥అనుపమ॥
కలలోన నీవే సకల లోకనాథా కో
కల లొసగవిచ్చి కాచినది విని ॥అనుపమ॥
రాజకుల కలశాబ్ధి రాజ సురపాల గజ
రాజ రక్షక త్యాగరాజ వినుత ॥అనుపమ॥

"నీది సముద్రమంత దయ, నిన్ను మించినవాడు లేడనుకుంటూ నిన్నుమన సారా నమ్మి నీవెంట వచ్చాను. అయినా నా మనోనాధుడవైన నీవు నన్ను రక్షించడం లేదు. నా నుదుటిమీద ఏదో వ్రాసేసి ఊరుకున్నావు. లొంగని ఈ శరీరాన్ని అదుపులో పెట్టడానికి [మేను+అనుప] ఇంకెవరు గతి నాకు? నీదయ కావాలి.

జనకుడి అల్లుడివి (జామాత). సీతమ్మతల్లివి [జనక+జ+మాత] కూడా నీవే. ఎందుకంటే ఆవిడకూ నీకు భేదమే లేదు. ఓ తండ్రీ [జనకా] నీవు ఇప్పటికి చేసిన ఆలస్యం చాలులే.

పీతాంబరాన్ని ధరించే [కనక+పట+ధర] రామా! నన్ను చూడడానికి కపటత్వం ఎందుకు చూపిస్తున్నావు? [కన+కపటమేల?] భయం అనేది మరచి [తనుకు +అనక] నీ నామ పఠనం చేస్తానయ్యా!

నాకు కలలో కూడా నీవే. ఎప్పుడూ నాకు నీమీదే ధ్యాస నీవు అన్నిలోకాలకూ నాధుడవు. ద్రౌపదికి కోకలిచ్చి సునాయాసంగా బ్రోచినవాడవని విన్నాను.

రాజవంశం అనే పాల సముద్రంలోంచి పుట్టిన చంద్రుడివి. [రాజుకు మరో అర్థం చంద్రుడు.] దేవతల నందరినీ పాలించేవాడివి. గజేంద్రుణ్ణి రక్షించినవాడవు.

ఇట్టి కరుణా సముద్రుడవైన నీవు నన్ను ఎప్పుడు రక్షించేది?

యమకం, అనుప్రాసలు నిండా ఉపయోగించి తన శబ్దాలంకార ప్రతిభను ఈ పాటలో చూపించాడు త్యాగయ్య. అంతేకాదు సుదీర్ఘ సమాసాలు, సంస్కృత భూయిష్టమైన పదాలూ ఎక్కువగా ఉన్నప్పుడు ఆ ఉద్ధృతికి తగిన 'అఠాణా' వంటి రాగాలను ఎన్నుకోవడంలో ఆయనది అవితరసాధ్యమైన నేర్పు. [ఇదే రాగంలో ఉన్న "బాలకనకమయచేల సుజన పరిపాల శ్రీ రమాలోల-విధృత శరజాల-శుభద కరుణాలవాల-ఘననీల నవ్యవనమాలికాభరణ- ఏల నీదయరాదు" మరొక ఆణిముత్యం. అందులోని ఒక చరణంలో 'నాగశయన- వరనాగవరద-పున్నాగ' అనే మాటలో వరుసగా "పాము, ఏనుగు, పురుష శ్రేష్ఠుడు" అనే నానార్థాలను "నాగ" శబ్దానికి తీసుకుని తన ప్రత్యేకతను చూపించాడు.]

ఇంత జటిలమైన పాటలో కూడా 'కలలోన నీవే' అన్న చిన్ని జాతీయాన్ని ఇమడ్చడం ఆయన మరచిపోలేదు.

ఇంత అందమైన సాహిత్యంగల ఈపాటలోనిఆఖరిచరణాన్ని మాత్రమే పాడి ఊరుకోకుండా గాయకులు కనీసం మరొక్క చరణాన్నైనా పాడితే రక్తిగా ఉంటుంది.

— వ్యాఖ్యానము :

(శ్రీ) కొల్లూరి సత్యరామశివ ప్రసాద్ —

# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202
By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

# *The Fastest Way For Your Savings To Grow...*

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

YOUTH FORUM

K.V.RAO.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month, Telugu Jyothi publishes 20 interesting questions to its readers and provides the answers elsewhere in this issue. The subject for this month is shark.

Of all creatures that roam the seas, the most hated and feared is the shark. A prehistoric predator that has fired man's fantasies for thousands of years, the shark has been studied by scholars as early as Aristotle (384-322 BC). The sharks live in salt water mostly and are related to fishes.

1. In the evolution, when do you think sharks made their appearance first ?
2. How many species of sharks are there in the world ?
3. Which sharks are dangerous ?
4. Are there man-eating sharks? Which is the deadliest ?
5. How do sharks find their food/prey ?
6. How do sharks differ from other fishes ?
7. Which is the biggest and which is the smallest shark in the world ?
8. How many teeth does shark have ?
9. Does sharks lay eggs or give birth to babies ?
10. Skin of shark is not smooth - why ?
11. How do you assess the age of a shark ?
12. Do sharks ever stop swimming ?
13. Do sharks ever sleep ?
14. Do all sharks live at sea only?
15. Why is shark called 'garbage collector of the sea' ?
16. Do sharks have good sight and hearing to catch its prey ?
17. Can teeth of shark be used for identifying the species?
18. What do sharks eat ?
19. Which is the natural enemy of the shark?
20. Who wrote the book "Jaws" ?

Answers on page no.........

మనసుని డబ్బుతో గాక
ఆత్మతో జయించగలం — స్పినోజా

* * *

వాక్పరుషానికి వశమై తిట్ల కవితల్లే వాడు
అహింసావాది కాలేడు. — మహాత్మాగాంధి

సజ్జనుడి సంపాదన మేఘం వలె,
తిరిగి దానం చేయబడుతుంది. — కాళిదాసు

లోకంలో అన్నీ తేలిక అనుకున్నవాడు చాలా
కష్టాలు ఎదుర్కొంటాడు.
—లావోత్సే

ఎన్ని గ్రంథాలు చదివావు? అని కాదు, ఎటు
వంటి గ్రంథాలు చదివావు? అనేది ముఖ్యం.
—కాల్టన్

నీవు నవ్వని రోజుపూర్తిగా వ్యర్థమవుతుంది.
—కేవ్‌ఫర్డ్

PLEASE RENEW MEMBERSHIP


# We bring you 78 years of service. Dedication and Experience... ...We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

**Services:**
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC



# రాజసం

—డి. శివరావ్ శాస్త్రి

గతించిన వైభవం యింకా మాసిపోని సువిశాలమైన ఆ హాల్లో ఆ వూరి పెద్దమనుషులు కూర్చుని చుట్టూ గోడలకి వున్న వెలిసిపోతున్న గిల్టు ఫ్రేముల నిలువెత్తు తైలవర్ణ చిత్రాలలో రాజసం తొంగి మూసేలా నిలబడ్డ క్రిందటి తరాల రాజుల ఔన్నత్యాన్నీ, దాతృత్వాన్నీ గురించి నెమ్మదిగా మాట్లాడుకుంటున్నారు. వారందరి కళ్ళల్లో భక్తి ప్రపత్తులు కనిపిస్తున్నాయి.

అంతఃపురంలో విశ్రాంతి తీసుకుంటున్న "రావు బహదూర్ రాజా కులదీప రాయణీం" గారికి వారి రాక గురించి విన్నవించాడు ఆ భవన ప్రత్యేక సేవకుడు 'రాయుడు'. పూర్వం "అద్దాల మహల్" అని పిలవబడే ఆ గది పెద్ద రాణీవారి శయ్యా మందిరం. ఆ గదిలో నుంచి దర్బారు హాల్లో ఏం జరిగినా మాడగలిగే ఏర్పాటువుంది. రాజావారు లేచి దర్బారు హాల్లో కూర్చుని వున్న పెద్దమనుషుల హావ భావాలని పరిశీలించి వారి ముఖాలలో కనిపిస్తున్న వినయ విధేయతలకి తృప్తిపడ్డారు.

ఆ అద్దాల మహల్లో మిగిలి వున్న ఒక్క అద్దంలో తన రూపాన్ని చూసుకున్నారు. మెలిదిరిగిన మీసాలు, నెరిసినా వెండిలా మెరుస్తూ అందంగా కనిపించే గిరజాల జుట్టు, విశాలమైన తెల్లని నుదుట పడ్డ ముడతలు ఆయన ఆరడుగుల ఆజానుబాహు విగ్రహానికి యింకాస్త ఠీవినీ, వింత ఆకర్షణనీ కలిగిస్తున్నాయి. ఇలాంటి దర్శనాల కోసం అల్మారాలో వుంచిన జరీపూల షేర్వాణీ తీసి అక్కడక్కడా చినుగుపడుతున్న అంగరఖా మీద ధరించారు. పైన మడతల పట్టు వుత్తరీయం వేసుకున్నారు. నల్లగా మెరుస్తున్న పాముతల చేతి కర్ర, బ్రిటీష్ కాలంనాటి పైపు చేతుల్లోకి తీసుకుని మరోసారి అద్దంలో చూసుకుని 'రాయుడూ' అన్నారు మెల్లగా నిట్టూర్చి. ఆయన గంభీర స్వరంలో గతించిన దర్పం, నిట్టూర్పులో గుండెల్లో రగులుతున్న విషాదం మిళితమై జీరగా ధ్వనించాయి. గది బయట నిలుచున్న రాయుడు 'చిత్తం దొరా' అన్నాడు వినయంగా.

రాయణీంగారి భార్య గతించిన తర్వాత ఆయన యిద్దరు కొడుకులూ రాచరికపు పడగనీడన యీ కాలంలో బ్రతకలేక ఎవరిదారి వారు చూసుకున్నారు. జమిందారులూ, రాజులూ మంత్రులుగా మారి మహారాజులుగా వెలుగుతున్న యీ రోజుల్లో కీర్తికాంత యింకా వదలని ఆ భవంతిలో ఒంటరి రాజావారికి విశ్వాసపాత్రుడూ, సేవకుడూ తోడుగా మిగిలింది రాయుడు ఒక్కడే.

ఆ భవంతి దర్బారు హాలులోని ఫర్నిచరు, షాండ్లీర్ తప్ప మిగిలిన అన్ని గదులలోని విలువైన వస్తువులు, అద్దాలు, అలంకారాలు, వెండి బంగారు పాత్రలు అన్నీ గతించాయి. ఒక్కొక్క వస్తువూ సిటీలోని 'యాంటిక్' షాపుల్లో అమ్మబడ్డాయి రహస్యంగా. రాయణీంగారు వారి కీర్తి ప్రతిష్టలూ, వంశ మర్యాదలూ, దర్జా, దర్పంల కేమాత్రం లోటు రానీయకుండా వ్యవహరిస్తారు. ఆ జిల్లాలో వారి పూర్వీకులు దాన ధర్మాలు చేసిన భవనాలు, మడులు, మాన్యాలు ఎన్నో వున్నాయి. ఆ వూరికి వచ్చిన పెద్ద ఆఫీసర్లు, మంత్రులు రాయణీంగారి దర్శనం, ఆతిధ్యం పొందవలసిందే యీ నాటికీ. నెల రోజుల క్రితం రాజా రాయణీంగారి డెబ్భైయవ జన్మ దినోత్సవ సన్మాన సభలో మంత్రిగారి సమక్షాన ఆ వూరి పెద్దలు ఆ వూరికి కాలేజీ లేని లోటును, దాని అవసరాన్నీ ప్రతిపాదించారు. ఆ వూరి నుంచే ఎన్నికైన మంత్రిగారు 'రాజాకులదిపరాయణీంగారి' పేరు మీదే ఆ కాలేజీ నిర్మించాలని వెంటనే తీర్మానించి, దానికి రాజావారి దాతృత్వానికి తగ్గట్లు భూరి విరాళం యివ్వాలనీ సూచించారు. రాజావారు వారి వంశ ప్రతిష్టకి తగినట్లు ఐదు లక్షల రూపాయిలు విరాళంగా ప్రకటించారు. ఆ సభలో తమ పూర్వీకులనీ, వారి పేరు ప్రతిష్టలు నిలుపుతున్న తమనీ కీర్తిస్తూ చేసిన వుపన్యాసాలకీ, ప్రజల జయజయ ధ్వానాలకీ రాయణీంగారికి తమ బాల్యం, వారి తండ్రి, తాతగార్ల వైభవం మదిలో రాజావారి పేరు మీద నెలకొల్పబడే కాలేజీ నిర్మాణ కమిటీ ఛైర్మన్ కోటయ్య, మెంబర్లూ యీ రోజు వేచి వున్నది ఆ విరాళం కోసమే. వెనక గదులని మరుగుపరుస్తూ కట్టిన పట్టు తెరని కాస్త తొలిగించి పట్టుకుని రాయుడు రాజావారి ఆగమనం ప్రకటించగా అందరూ లేచి నిలబడ్డారు. రాయణీంగారు పైపు పీలుస్తూ ఠీవీగా వేంచేసి వారందరి ప్రణామాలూ స్వీకరించి వారి ప్రత్యేక ఆసనం మీద వుపవిష్టులై చిరునవ్వు నవ్వారు. కమిటీ ఛైర్మన్ కోటయ్య చేతులు నలుపుకుంటూ సవినయంగా తమ రాకకు గల కారణం విన్నవించాడు. రాజా వారు తన కళ్ళ లోతుల్లో కదిలే విషాదం ఎవరూ గమనించకుండా జాగ్రత్తపడుతూ అదే చిరునవ్వుతో తల పంకించారు. కొంతసేపు రాయణీంగారి కీర్తి గానంచేసి కమిటీ మెంబర్లు సెలవు తీసుకున్నారు. ఆ మధ్యాహ్నం రాజావారి దర్శనానికి సిటీలో పేరు మోసిన సేఠ్ వచ్చాడు బ్రీఫ్‌కేస్‌తో. కాగితాలపై సంతకాలు జరిగాయి. రాజావారి చిట్టచివరి కీర్తి స్తంభం ఆ 'భవంతి' చేతులుమారింది ఐదు లక్షలకి. ఆ డబ్బు కాలేజీ కమిటీకి అందజేయబడింది ఆ సాయంత్రమే.

తెల్లవారి ఆ చుట్టుపక్కల వూళ్ళ ప్రజలు రాజా రాయణీంగారి మరణవార్త విని దిగ్భ్రాంతులై వారి భౌతిక కాయాన్ని అంతిమ దర్శనం చేసుకో డానికి భవంతి ముందు బారులు తీరసాగేరు. రాజా వారి భౌతికకాయం జరీపూల షేర్వాణీ, పైన పట్టు వుత్తరీయం, గులాబి రంగు తలపాగా, పూలదండలతో దర్పంగా, దర్జాగా దర్బారు హాల్లో వుంది. వారి ముఖం కొంచెం నీలి వర్ణంగా కనిపిస్తోంది పరీక్షగా చూస్తే.

వారి అంతిమ సంస్కారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఆ సాయంత్రం జరిగిన సంతాప సభలో రాజావారి గత చరిత్ర ఘనకీర్తి, వారి దాతృత్వం వేనోళ్ళ పొగడ్తల మధ్యలో ఒక వక్త వారి శరీరపు నీలి వర్ణాన్ని రాజవంశపు 'బ్లూ బ్లడ్'గా వర్ణించాడు. "రావు బహదూర్ రాజా కులదీపరాయణీం గారి శిలా విగ్రహం ప్రతిష్ఠించడానికి తీర్మానం జరిగింది. రాజావారి కీర్తి పతాకం నిలుస్తుంది. కానీ ఎవరికి తెలియనిది రాజావారు కితం రాత్రి 'పాయిజన్' త్రాగి నిద్రపోయారని.

తెలుగు కళా సమితి సభ్యత్వం స్వీకరించండి తెలుగు జ్యోతిని వెలిగించండి




(హాస్యప్రియ సౌజన్యంతో)

# సినీ తిమింగలం



ఉదయ శంకర్

మేనెల మధ్యాహ్నం 12-30 కావొస్తోంది. ఉస్మాన్ రోడ్డుని క్రాస్ చేసే బజుల్లా రోడ్ వద్ద కారు ఆగింది. కారులో నుండి తెల్ల లుంగీకాలర్ లేని హాఫ్ హాండ్ వైట్ షర్టు ధరించిన ఒక వ్యక్తి దిగి ఎడమ వైపు ఫుట్‌పాత్ మీదుగా నడక ప్రారంభించాడు.

"హల్లో! అన్న గొంతు విని కుడి వైపుకు చూచి "హల్లో" అని తనూ గ్రీట్ చేశాడు.

"ఏమిటిలా పోతున్నారు?" అన్నాడు అవతలి వ్యక్తి.

"ఏముంది సార్ మా బ్రతుకులు మీకు తెలియవూ! తెల్లవారుఝామునే వచ్చి నిద్రలేపి మరీ తీసుకెళ్ళారు, మార్నింగ్ కాల్‌షీట్ అర్జంటంటూ.

హీరోయిన్ని చిన్నప్పుడు పెంచిన పనివాడి వేషం వుందని చెప్పారు. తీరా పన్నెండుంపావయ్యింది. మీ షాట్ రేపు తీద్దాం అన్నాడు డైరెక్టర్. దాంతో బ్రేక్ చెప్పేశారు. డ్రైవర్ నన్ను తీసుకొచ్చి యిక్కడ దించేడు." అంటూ తన బాధంతా వెళ్ళగ్రక్కాడు క్రిష్ణమూర్తి.

"అలాగా! అరె అంటూ కళ్ళకున్న నల్లద్దాలు ఒకసారి తీసి తుడుచుకున్నాడు. హీరో వేషాల కోసం తిరుగుతున్న రవికిరణ్ అనే కొత్త కుర్రవాడు.

యిద్దరూ నడుస్తూపోతున్నారు ఫుట్‌పాత్ మీదుగా వారి ప్రక్కగా ఒక బెంజ్ కారు శబ్దం లేకుండా దూసుకుపోయింది.

ఇద్దరూ ఒక్కసారి ఆ కారులో వున్న పెద్ద హీరోకి చేతులెత్తారు, తమ ఉనికిని ఎరిగిస్తూ...

"సార్ కాఫీ త్రాగుదాం" అంటూ క్రిష్ణమూర్తిని బలవంతంగా ప్రక్కనే వున్న కాఫీ హోటల్లోకి లాక్కెళ్ళాడు కొత్త హీరో.

"అవున్సార్... మీరు కైకా ఫిలింస్‌వాళ్ళ పిక్చర్లో వున్నారా! మీ పేరు నిన్న మేగజైన్‌లో చూశాను" అన్నాడు!

"నేను సార్! ఆయనేరో ఆయన! అదే ఈ మధ్య చాలా మంది కన్ఫ్యూజై నన్నడుగుతున్నారు.

"మీరు సీనియరా! ఆయన సీనియరా...?"

'ఆయనొచ్చింది మొన్ననే, లాస్టియర్!

నేనొచ్చి బహుశా మీరు పుట్టుండక పోవచ్చు. 1955లో అనుకుంటా ఎల్.వి. ప్రసాద్ గారు కొత్త ఆర్టిస్టులకు అవకాశం అని ప్రకటిస్తే అది చూసి, అప్పటికి పని చేస్తున్న అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఎల్.డి.సి. ఉద్యోగానికి రిజైన్ చేసి వచ్చాను.

ఇప్పుడాఫీసుల చుట్టూ తిరుగుతున్నా ఫుడ్ లేకుండా..." అంటూ ఘనమైన తన గతాన్ని చెప్పాడు క్రిష్ణమూర్తి.

ఇదంతా ఆ వెనుక కుర్చీలో వున్న ఓ వ్యక్తి శ్రద్ధగా ఆలకిస్తూ మధ్య ఓ సారి వెనుదిరిగి చూస్తున్నారు.

నిలబడుదువుగాని అంటూ పైకి ఎత్తుతాడు మాటలతో.

అంతే ఆ కుర్రవాడు ఆత్రేయంతైనట్లు కాలరెగరేస్తూ వెళ్ళిపోతాడు. ఆ మర్నాడు - మరోనాడు - నాలుగోనాడు తిరుగుతాడు ఆఫీసు చుట్టూ కుర్రవాడు.

"కథ చేతికిస్తూ...... బలమైన సెంట్ మెంట్ కావాలి బాబూ" ఫ్రైచేసి చూడు ఏదైనా వుంటే,... అంటాడీ మోహన్ రెడ్డి. యింకా ఆ కుర్రాడికి ఓపిక, సహనం వుంటే ఏదో రాసిందల్లా తీసుకొచ్చి యిస్తుంటాడు.

అలా తీసుకొచ్చిన మల్లారెడ్డి ఓ కుర్రవాడితో కాఫీలు తెప్పిస్తుంటాడు ఇంటి దగ్గర. ఓపిక, జేబులో డబ్బులు ఖాళీ అయ్యాక యింకా ఆ కుర్రవాడు ఆ ఛాయలకి రాడు. రెడ్డికి యిలాంటి స్క్రిప్ట్ గేదరింగ్

"అవున్సార్ మోహన రెడ్డి ముందా! మీరు ముందా సార్?" అన్నాడు కొత్త హీరో కనీసం సీనియారిటీ ఇన్ఫర్మేషన్ అయినా తెలుస్తుందని.

"ఆయనా నేనొచ్చిన రెండేళ్ళకు వచ్చాడు" అన్నాడు కృష్ణమూర్తి.

"కానీ ఈ రోజున కథా రచయిత నంటాడు, యాక్టర్, ప్రొడ్యూసర్, డైరెక్టర్ కూడాను..."

"ఏముంది సార్ రవికిరణ్‌గారూ! కొత్త కుర్రవాళ్ళు ఏవో కథలు వ్రాసుకుని మద్రాసొచ్చి నాలుగాఫీసులు తిరుగుతారు. అలాగే ఈ రెడ్డి దగ్గరకి వెడుతారు.

రెడ్డి కథ వింటాడు, ఒక వేళ వినే ఓపిక లేకపోతే, నాకు కథ యిచ్చి రేపురా, చదివి చూస్తాను పని కొస్తదో లేదో... మా బేనర్ మీద నువ్వు రైటర్‌గా చాలా వుంటుంది. ఇక డైరెక్షన్ అంటారా! లైట బాయి కూడా చేస్తాడు, రోజూ అన్నీ చూస్తున్నాడు కాబట్టి.

"ఈ రోజున సాహిత్యం, సంగీతం, 'యిలా వుండాలి' అని, కథ - కథనం సమర్థవంతంగా, ప్రేక్షకుడికి నచ్చే విధంగా ఆలోచించి సినిమా తీసేవాళ్లెంతమంది సార్?

సినిమా ఫార్ములా అందరికీ తెలుసు-మూడు డ్యాన్సులు, నాల్గు ఫైట్‌లు, రెండు రెయిన్ సాంగ్స్ - అంటూ సుదీర్ఘంగా ఒక లెక్చర్ దంచాడు చేతిలో వడ ముక్క వెయిట్ చేయడంతో దాన్ని నోట్లోకి తోశాడు.

క్రిష్ణమూర్తికి రవికిరణ్‌తో పరిచయం ఇద్దరూ కలిసి ఒక పిక్చర్లో పనిచేయడంతో జరిగింది. ఇది మూడో సారి కలుసుకోవడం వాళ్ళుభయులూ...

రవికిరణ్ వడముక్కలు విరిచి సాంబార్ గిన్నెలో స్పూన్‌తో వేస్తున్నాడు.

చేతికి రెండు పెద్ద వుంగరాలు, మెడలో ఒక గోల్డు చెయిన్ చూసే సరికి.

ఏదో బాగా వున్న బాపతే, సినిమా పిచ్చికొద్దీ వచ్చుంటాడు' అని మనసులో అనుకోసాగాడు.

'సరే ఎందుకైనా మంచిది, కుర్రవాడు మనమంటే ఒక అభిమానం చూపిస్తున్నాడు, ఇప్పుడున్నవాళ్ళ మీద చాలా బెటర్! ఒక ముక్క కదలేసి చూస్తే ఏమంటాడో చూద్దాం అనుకుని...

"కిరణ్‌గారూ! ఏదైనా మంచి పార్టీ వుంటే చూడండి, మన దగ్గరొక మంచి సబ్జెక్టుంది." అంటూ టీ చెప్పాడు సర్వర్‌కి.

"చూద్దాం అండి" అన్నాడు కొత్త కుర్రవాడు.

*   *   *

ఆ రోజు జగదాంబ పిక్చర్స్ షూటింగ్ జరుగుతోంది ఎ.వి.ఎమ్.లో. తన షాట్ అయిపోవడంతో సిగరెట్ ఊదుకుంటూ వస్తున్నాడు బైటికి కృష్ణమూర్తి.

''ఏవండోయ్ క్రిష్ణమూర్తిగారు!'' అన్నదొక గొంతు చెట్టు క్రింద నుండి అటువైపు చూసి,'' హల్లో సార్, బహుకాల దర్శనం - ఏమిటి ఈ మధ్య అసలు దర్శనం లేదు - చూస్తున్నాం బిజీగా కన్పిస్తున్నారు అన్ని పిక్చర్లోనూ మీ పేరే...''

''ఏదో మీ దయ...'' అన్నాడు అవతలి వ్యక్తి, విలన్ వేషాల రంగారావు ''మా దయేముంది సార్ - భగవంతుడి దయ అనండి...''

''సరే కాని క్రిష్ణమూర్తిగారూ, ఒక్క మాట మీతో చెప్పాలని చాల రోజులు నుండి ఎదురు చూస్తున్నాను.

అంతమందిని చూశాం కాని, ఒక్కళ్ళూ చెప్పలేదండి కరెక్టుగా, శ్రీనివాస్ తీసుకొచ్చిన ఒంగోలు సిద్ధాంతిగాని' మీరు తీసుకొచ్చిన బెజవాడ సిద్ధాంతిగాని, ప్రొడక్షన్ వెంగయ్య తెచ్చిన అనకాపల్లి దేవీ ఉపాసకుడుగాని, స్టిల్స్ ఆయన చెప్పిన అంజనాలు వేసే ఆయనగాని ఎవ్వడూ చెప్పలేద్సార్. అల్లాటిది కొత్తగా వచ్చాడు సార్ కుర్రవాడు, చాలా బాగా చెప్తున్నాడు, నాకు డేట్‌తో సహా చెప్పాడు సార్.

''చెప్పినట్టుగ్గానే కళ్యాణి ఫిలింస్ వాళ్ళది ఒకటి వచ్చింది. వరుసనే పధొచ్చినవి. లైఫులో యిదే బిజీ, మీకు తెలియనిదేముంది...'' అంటూ తన పిక్చర్ల ప్రోగ్రెస్, కుర్ర జ్యోస్యుడి పాండిత్యం గురించి ఊక దంపుదంచాడు నిత్యం నమ్మకాలతో ఊగే రంగారావు.

''ఎవర్సార్! ఎక్కడ అడ్రస్ అతనిది...''

''మీరు తప్పకుండా కలవాలి అతన్ని!'' అంటూ అడ్రస్ చెప్పి క్రిష్ణమూర్తి చేత రాయించేశాడు.

'ఎట్లైనా పరిస్థితులలోనైనా యితగాణ్ణి ఈ వేళ కలుసుకోవాలి. బెజవాడ సిద్ధాంతి చెప్పిన టైము దాటిపోవస్తోంది, ఏమీ మార్పు కనబడలేదు. ఆఖరి రెండు రోజులూ ఎల్లుండితో పూర్తి అనుకుంటూ ఎకాఎకిన ఆ సాయంత్రం రంగారావు చెప్పిన అడ్రస్‌కెళ్ళి వాకబు చేశాడు.

తీరా వెళ్ళి అడిగితే సిద్ధాంతిగారు కేంపు వెళ్ళారని తెలిసింది. అది విని అక్కడి నుండి కళ్యాణి ఫిలింస్ వాళ్ళు యివ్వవలసిన పాత బకాయి కోసం బయలు దేరాడు.

రోహిణి యింటర్నేషనల్ వద్ద కొచ్చి ఆగాడు, అటుగా వస్తున్న ఆటోని చూసి,

ఇంతలో వైట్ డ్రెస్ వేసుకుని సిగరెట్టు త్రాగుతూ నిల్చున్న ఓ వ్యక్తి క్రిష్ణమూర్తిని రమ్మన్నట్లు సౌంజ్ఞ చేశాడు.

అది చూసి క్రిష్ణమూర్తి 'ఏమిటి తననా లేక ఎవరినైనానా' అని వెనక్కి తిరిగి చూశాడు.

మళ్ళీ తననే అన్నట్టు సౌంజ్ఞ' వచ్చే సరికి నేరుగా వెళ్ళాడు 'ఏమి సార్?'' అంటూ.

''మీరు క్రిష్ణమూర్తిగారు కదూ!'' అన్నాడు అవతలి వ్యక్తి . 'అవున్సార్, మీరెవరు -, ''అన్నాడు,' నన్ను అంత బాగా గుర్తించే ఆంధ్రులున్నారు కాబోలు' ననుకొంటూ యింతకాలం రామారావు, నాగేశ్వరరావులకే అభిమానులున్నారని భావించే క్రిష్ణమూర్తి.

''నాపేరు మోహన్‌రావు. మాది అమలాపురం.

రండి మీతో మాట్లాడాలి, చాలా కాలం నుండి వున్న వారు సినీ యిండస్ట్రీలో, మీలాంటివాళ్ళ నడిగితే కరెక్టు యిన్ఫర్మేషన్ వస్తుంది'' అంటూ......

ఇద్దరూ రోహిణి రూమ్ నెం 18కు నడిచారు.

''కూర్చోండి'' అంటూ కుర్చీ చూపించాడు - మోహనరావు.

''వేస్తారా'' అంటూ బాటిల్ విప్పసాగాడు.

''వద్దు సార్! నాకాట్టే అలవాటు లేదు!' అంటూ వినయంగా తప్పించుకోబోయాడు క్రిష్ణమూర్తి.

''అలవాటు దేముంది సార్, కొంచెం తీసుకోండి'' అంటూ గ్లాసునిండా నింపి క్రిష్ణమూర్తి చేతికి అందించాడు.

''విషయం ఏమిటో తెలియదు. చూస్తుంటే యిదేదో ప్రొడ్యూసర్ లాగున్నాడు - ఎందుకైనా మంచిది కాదంటే మన మీద అభిప్రాయం వేరుగా వుండొచ్చు అనుకుని, మోహన్రావు చేతిలోని గ్లాసు అందుకున్నాడు.

''నేను ఒక పిక్చర్ తీద్దామని వచ్చాను సార్, వచ్చి ఈ రోజుకి సరిగ్గా నెలా పదిహేను రోజులవుతోంది.

నారాయణస్వామిని డైరెక్టర్‌గా పెట్టాలి, అడ్వాన్స్ తీసుకున్నాడు, ఇంకా ఎవరో క్రొత్త హీరోయిన్ అన్నాడు, ఆ అమ్మాయికి కూడా అడ్వాన్స్ యిప్పించాడు.

కథ విషయానికొచ్చేసరికి యిదిగో ఈ వేళ చెప్తాను - రేపు చెప్తాను అంటూ ఇరవై రోజులు గడిపేడు - ముందూ, గిందూ ఏదైతేనే నెల పూర్తయ్యేసరికి ఏభై వేలు వేస్ట్ అయ్యాయి. దానితో నేను ఆయన్ని కట్ చేసుకుని వేరే ప్రయత్నంలో వున్నాను.

మీలాంటి వాళ్ళను అడిగి ఆలోచిద్దామని చూస్తున్నాను......'' అంటూ తను చెప్పదలచుకున్నది వివరించేశాడు మోహన్రావు.

దేనికోసమైతే ఎదురు చూస్తున్నాడో అది ఒక్కసారి తనని వెతుకుతూ వచ్చినట్టనిపించింది క్రిష్ణమూర్తికి. మనస్సులో ఒక్కసారి బెజవాడ సిద్ధాంతి గ్రహాలను లెక్కకడుతూ క్లోజు షాట్‌లో కన్పించాడు. 'ఎంతైనా గట్టివాడే, అందుకే హైదరాబాద్‌లో అంత పలుకుబడి సంపాదించాడు' అనుకుంటూ...

''చేద్దాం సార్. తప్పకుండా, ముందుగా తెలిసుంటే మీకు అసలు డబ్బు వేస్ట్ అయి వుండేది కాదు - '' అన్నాడు.

''నేను తప్పు పని చేశా, మొదట్లోనే మీలాంటి ఎక్స్‌పీరియన్స్ వున్నవారితో సంప్రదించి మీ గైడెన్స్ ఫాలో అయి వుండాల్సింది'' అంటూ క్రిష్ణమూర్తికి సీనియారిటీ సర్టిఫికెట్టు యిచ్చాడు.

'మనం ఏమీ సాధించకపోయినా, ఈ పాటి సీనియారిటీ వున్న రీత్యా, వీడు మనల్ని గుర్తించాడు. వెధవది ఆంధ్రులు గుర్తించక పోయినా' అనుకున్నాడు వీడు ఆంధ్రుడు కానట్టుగా.

మోహన్రావు మనిషి నీటుగా, చెవుల మట్టానికి తమ్మెలు తీర్చి దిద్ది, సన్నటి ఫ్రెంచ్ కట్ మీసంతో చూచే వాళ్ళకి హుందాగా, అందంగా కన్పిస్తాడు.

మెడలో పులిగోరుతో వున్న చైన్, గోల్డ్ వాచీ, చేవ్రేళ్ళకు రెండేసి ఉంగరాల చొప్పున నాలుగు వుంగరాలు ధరించాడు.

చూసిన వెంటనే మనిషి దుస్తుల ధారణని బట్టి లెక్క వేయడం క్రిష్ణమూర్తికి బాగా అలవాటు. కడారు నాగభూషణంగారులాంటివాళ్ళ నెందర్నో చూసిన వ్యక్తి కాబట్టి మోహన్రావుని, చేతులకి, మెడలోను వున్న బంగారం అంచనా వేసి వాటితోనే ఒక పిక్చర్ తీసేయ్యొచ్చనుకున్నాడు మనస్సులో, ఒక్కొక్క పెగ్గు విస్కీ మ్రింగుతూ-

''సార్! మీకు రేపు షూటింగ్ ఏమైనా వుందా!''

''లేదు సార్, ఖాళీ యే రేపు—''

''ఐతే మీరు రేపు ఉదయం వస్తే అన్ని విషయాలు మాట్లాడుకుందాం'' అంటూ తన గ్లాసులో పోసుకుని మిగిలింది కొంచెం వెలితిగా వున్న క్రిష్ణమూర్తి గ్లాసు నిండి పొర్లేటట్టుగ్గా పోసేశాడు విస్కీ.

''చాలు సార్! చాలు, చాలు'' అంటూ కంగారు పడ్డాడు. కొంతసేపటికి యిద్దరూ గ్లాసులు ఖాళీ చేసేశారు.

''సరేసార్! రేపు కలుద్దాం'' అంటూ మోహన్రావు భోజనానికి లేచాడు. కృష్ణమూర్తికి త్రాగాలని లేకపోయినా, పిక్చర్ విషయం యింకా ఏమైనా మాట్లాడతాడేమోనని చూశాడు.

మోహన్రావు లేవడంతో తనూ లేచాడు.

ఒక్కసారి తనని వెనుక నుండి ఎవరో ముందుకి త్రోసినట్టైంది. కంట్లో మసక కమ్మింది. నిలబడి తమాయించుకున్నాడు. ఎప్పుడూ కన్నా డోస్ ఎక్కువైందని అనుకుంటూ బైటికి నడిచాడు.

కృష్ణమూర్తి రావడం, మోహన్రావు ఏవో విషయాలు మాట్లాడ్డం! ఒక్కో రోజు ఎంతో కొంత శుక్రతీర్థం యిద్దరూ సేవించడం జరుగుతోంది. ఇలా ఓ పది రోజులు గడిచింది,

ఐతే కృష్ణమూర్తి లాగానే వచ్చే వ్యక్తులు యింకా వున్నారు. పాపం మోహన్రావు ఎవరికిచ్చిన టైమింగ్స్‌లో వారితో మాట్లాడ్డం, వారిని సంతృప్తిపరచడం బాగా తెలుసు.

ఆదివారం ఉదయం సిగరెట్టు త్రాగుతూ కిటికీగుండా చూస్తున్నాడు అటూయిటూ వెళ్తున్న వాహనాలని మోహన్రావు. ఇంతలో తలుపు చప్పుడైంది. వెళ్ళి తలుపు తెరిచాడు.

నవ్వుతూ ఫ్రెష్‌గా కన్పించాడు కృష్ణమూర్తి, ''గుడ్ మార్నింగ్ సార్'' అంటూ-

''గుడ్ మార్నింగ్, రండి, కూర్చోండి'' అంటూ కుర్చీ చూపించాడు. ''సార్ యీవేళ నా లైఫ్‌లో ఎప్పుడూ పడనంత టెన్షన్‌గా వుంది ''మోహన్రావు దిగాలుపడ్డ ముఖంతో''

'ఏమైంది సార్ -'' అన్నాడు కృష్ణమూర్తి తనదే ఆ ప్రోబ్లమ్ అన్నట్టు ఫోజు పెట్టి.

''ఏమీ లేదు, ఫ్రెండొకాయన ఇరవై వేలు తీసుకెళ్ళాడు షెడ్యూల్‌కి తక్కువగా వుందని, నిన్నటికి తెచ్చి ఇస్తానన్నాడు. అలాంటిది యిప్పటికి యింకా అందలేదది.

ఈ వేళ తర్టీఫస్ట్! లాడ్జి అడగకుండా కట్టడం మనకు అలవాటు, వారు అడిగేసరికి యివ్వకపోతే రభస, అలాంటిది మనకి కుదరదు'' అన్నాడు తన హోదాని గుర్తించేటట్టుగా-

''ఓపని చేస్తారా మీరు -'' మళ్ళీ తనే.

''ఏమిటి సార్!'' అన్నాడు కృష్ణమూర్తి దేనికైనా సిద్ధంగా వున్నట్టుగా

''ఈ చైన్ తీసికెళ్ళి తాకట్టు పెట్టి ఓ పది తీసుకురండి. నాల్గు రోజుల్లో తిరిగి విడిపించేద్దురు గాని......'' కృష్ణమూర్తికి అవకాశం ఏదో లభించినట్టైంది. ఆలోచించాడు ఒక్కసారి 'తన ఫ్రెండు ఓ పాతిక వున్నట్టు, సినిమా గురించి అస్తమాను తనని అడుగుతున్నట్టు జ్ఞాపకం వచ్చింది - సరే వెళ్ళి వాడిని చూద్దాం- వాడు యిచ్చాడంటే, తీసుకొచ్చి యితగాడికి ఈ టైములో యిచ్చామంటే - మన మీద ఓ పెద్ద గురి వుంటుంది, దాంతో మనకి బాగా దగ్గరగా వుంటాడు. అని దూరంగా ఆలోచించాడు కృష్ణమూర్తి.

''ఏమిటి సార్ ఆలోచిస్తున్నారు, ఏం... మీకు ఏమైనా పనుందా!'' అన్నాడు మోహన్రావు-

'లేదు సార్- గొలుసు అక్కరలేదు. నేను ట్రై చేసి మధ్యాహ్నం కల్లా తీసుకొస్తాను'' అంటూ కదిలాడు-

బెజవాడ సిద్ధాంతి చెప్పిన నీచభంగరాజ యోగమంటే ఈ విధంగా వుంటుంది కాబోలునని అనుకున్నాడు కృష్ణమూర్తి తేనాంపేటలో వున్న ఓ సందులో దూరుతూ...

"రా! బావా రా!" అంటూ ఆహ్వానించాడు కృష్ణమూర్తిని అల్లంత దూరంలో చూసి,

'గురూ! కృష్ణతో మాట్లడాను మొన్న, కన్ సెషన్ బాగా యిస్తాడు మనకి, యిదే ఛాన్సు ఒక చిన్న ఎనౌన్స్ మెంటు యిచ్చేద్దాం.

"సరే అలాగే! నేనెప్పుడో రెడీ అన్నాను గదా!" అన్నాడు ఆ పాతికవేల ప్రొడ్యూసర్ సినిమా మోజు మీద.

"సరే ఐతే ఓ ఆరు చూడు యిప్పుడు! మిగిలిన నాలుగు నా దగ్గర వున్నాయి' అని పచ్చిఅబద్దం ఆడాడు.

"ఆరంటే రేపటి వరకు ఆగాలి. మొన్న మా బావమర్ది సరుకు విడిపించడానికని చేబదులుగా తీసుకున్నాడు. రేపు తీసుకొచ్చి యిస్తాను..."

"ఇప్పుడు రెడీగా ఎంతుంది!"

"ఇంట్లో ఓ మూడు వరకూ వుంటుంది"

"సరే అదియ్యి. నాదగ్గరున్న దేసి సరిపెడతాను, నువ్వు తీసుకొచ్చిన తర్వాత మిగిలినది మనమిద్దరమూ వెళ్ళి యిద్దాం కృష్ణకు" అన్నాడు

తను డైరెక్టుగా హీరో దగ్గరికి వెళ్ళి అడ్వాన్స్ యివ్వడం అనేసరికి ఒక్కసారి ఒళ్ళు పులకించింది, తను ఆ రోజు సినిమా పత్రికలో చదివే ప్రొడ్యూసర్లే ప్రక్కగా నిలబడినట్లు అనిపించింది లాంగ్ షాట్‌లో.

లోపలికి వెళ్ళి యింట్లో నాలుగు చోట్ల పెట్టిందీ తడిమి తీసుకుని వచ్చి యిచ్చాడు కృష్ణమూర్తికి. అది తీసుకుని సరాసరి నేరుగా కళ్యాణి ఫిలింస్ ఆఫీస్‌కి వెళ్ళాడు.

'అబ్బా బ్రతికించావురా భగవంతుడా!' అనుకున్నాడు- ఎప్పుడూ ఆఫీసులో దొరకని ప్రొడ్యూసర్ రఘురామ రెడ్డిని చూసేసరికి

"నమస్కారం సార్!" అంటూ పరమానందంతో

"రండి" అంటూ సాదరంగా ఆహ్వానించాడు రెడ్డి, "మీ బేలెన్స్ తీసేసుకోండి. నేను మళ్ళీ హైదరాబాద్ వెళ్ళాలి," అంటూ ఆ మాటతో ప్రపంచంలో అదృష్టం అంతా తనదేలా అన్పించింది కృష్ణమూర్తికి.

చెక్కు యిస్తాడనుకున్న రెడ్డి తీరా కేష్ యిస్తుంటే అదీ రెండు పిక్చర్లదీ కలిపి యివ్వడంతో కృష్ణమూర్తికి ప్రపంచాన్ని జయించినంత ఆనందం కల్గింది ఒక్కసారి.

అది తీసుకుని హడావిడిగా రోహిణీ ఇంటర్నేషనల్‌కి వచ్చి మోహన్రావు ముందు వాలాడు చంద్ర మండలం నుండి వచ్చిన ప్రథమ మానవుడిలా.

కళ్ళు మిలమిల మెరిసినయి మోహన్రావుకి, లెక్క పెట్టాడు'

"మీరు భోజనం చేశారా? చేస్తారా!" అన్నాడు.

"లేదు సార్ చేసేశాను" అన్నాడు ఎప్పుడూ తను టైముకి భోంచేసేవాడిలా,

"మీకు శ్రమ యిచ్చానూ సార్, రెండ్రోజులలో సర్దేద్దురుగాని..."

"ఇద్దరుగాని, దానికేం ఫరవాలే" అన్నాడు కృష్ణమూర్తి మోహన్రావుతో పార్టనరైపోయినట్టు.

ఆ రోజు సాయంకాలం వరకూ పిక్చర్ బడ్జెట్ గురించి, మార్కెట్టున్న డైరెక్టర్ల గురించి తీవ్రంగా చర్చించారు యిద్దరు-

బెజవాడ సిద్ధాంతి ప్రెడిక్షన్ రోజు-రోజుకి కృష్ణమూర్తిని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది.

ఆ మర్నాడు యథాప్రకారం రోహిణీ మెట్లన్ని ఎక్కి ఎడమ వైపుకి తిరిగాడు, మోహన్రావు రూముకి తాళం కప్ప వ్రేలాడుతోంది. గుమ్మం దగ్గరకి వెళ్ళి చూశాడు కిటికీ నుండి లోనికి. లోన ఏ సామాన్లు లేవు. బెడ్, ఛైర్స్ తప్ప. గబ-గబా క్రిందకి దిగి వచ్చి మేనేజర్ని అడిగాడు మోహన్రావు రూమ్ నెంబరు చెప్పి-

"అతను రాత్రే ఖాళీ చేసేశాడు, ఏం మీదగ్గరా ఏమన్నా తీసుకున్నాడా?" అన్నాడు-

'ఏం ఎవరన్నా వచ్చారా ఆయన గురించి?"

"ఉదయం అప్పుడే ముగ్గురొచ్చారు - ఏదో పార్టనర్స్‌గా చేరదామని ఆయనకి చేబదుళ్ళుగా యిచ్చారట ఓ ముప్పై వరకు!"

ఆ మాటతో కృష్ణమూర్తి గుండె ఆగినంత పనయ్యింది. కండ్లకి చీకటి క్రమ్మినట్టైంది. కొంత సేపు ఏమీ కన్పించలేదు.

నెమ్మదిగా నడిచాడు బైటకి.

శూన్యంలోకి చూస్తున్నా చూపు తడికమ్మి మసకబారింది.

ఆ రోజు రవికిరణ్‌తో మాట్లాడుతుంటే వెనుక సీట్లో కూర్చొని తనను అస్తమానూ పరిశీలనగా చూసింది యీ మోహన్రావేనని - యిప్పటికీ తట్టలేద తనికి

*

PLEASE RENEW MEM-BER-SHIP + RECEIVE TJ.




CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.

& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

VIRANI JEWELER'S

WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS

24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS

All our products are fully guaranteed!

548-4111

Jesal Sari

LATEST IN FASHION

SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS

548-4110

EDISON APPLIANCES

House of 110/220 Volt Appliances

Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM
& Vice Versa
Special: $18.99 per Tape.

494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about 1/4 mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

INVESTMENT MANAGEMENT

STOCKS, BONDS & OPTIONS

**DISCOUNT BROKER**



*Gives*

**FULL-SERVICE**

1. Investment Information
2. Savings on Commissions
3. Retirement Accounts: IRAs & KEOGHs

**Vaikunta Murty Gulivindala**

**WILLIAM M. CADDEN & CO.**
100 WALL STREET, 21st Floor, New York, New York 10005
**800-221-2889 MURTY 212-747-5018**
MEMBER, NASD / SIPC

CORALS, PEARLS, JADE, CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36, 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

BOJEDLA & COMPANY
PUBLIC ACCOUNTANT

Corporate Taxes — Partnership Taxes
Individual Taxes — Investment Analysis

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)

(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"

R.K VIDEO DUB — PAL • NTSC • SECAM

**PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:**

**DIGITAL SYSTEM**

**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")**


DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR BELANI
**R.K. VIDEO DUB, INC.**
60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

**WE DO VIDEO COVERAGE OF WEDDINGS**
**$35 — ½ Hour (min. 3 Hrs.)**

***SPECIAL OFFER***

**GET $5 OFF**

**Regular Price of $39.95 per tape up to 3 hours**
**WITH THIS COUPON**
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

**EXTRA COPY $15 ONLY**

# "సన్నుతి" — కావ్యసమీక్ష

పూజ్యులు, విద్యాధికులు, అనేక విద్యాపట్టభద్రులు, సుజన స్నేహ పరివేష్టితులు, సహజ కవితా విశారదులు అయిన మిత్రులు శ్రీ వేమూరి వేంకటరామనాథం గార్ని ఈమధ్య వ్యక్తిగతంగా కలిసి కాలక్షేపం చేసే సదవకాశాన్ని ఈ జగన్నాటక కల్పించింది. ఆయన బాహ్యాలంకరణ కించిత్ అధునాతనంగా కనిపించినా, పదహారణాల ఆంధ్రత్వం, ఆయన మాట, నడతల్లో కొట్టొచ్చినట్లు కనిపించింది. వారి కవితా కన్య ముగ్ధ, సుకుమార, మరంద మాధురీ అనిపించక మానదు ఆయన కవిత్వం చదివితే. వారి అంతర్గత భావనా తరంగాలు తరంగిణులై పెల్లుబికి, వెల్లువై జాలువారింది ప్రతి పద్యం లోనూ.

"సన్నుతి" అనే కావ్యం శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే గౌరవింపబడి, ప్రచురింపబడినది. ఇది నిజంగా దేవస్థానం ఆస్థాన గౌరవాన్ని పెంచింది నా ఉద్దేశ్యంలో. ఇందులో భక్తి భావప్రకటనలు కోకొల్లలు. కీ.శే. ఆచార్య దివాకర్ల వేంకటావధాని గారన్నట్లు, "శ్రీ రామనాథం గారి పద్యముల కూర్పులో ఒక నవ్యత కనిపించును. ఛందస్సు వారి చేతిలో అపూర్వమైన జిగి బిగువులను సంతరించుకున్నది. భాషపై ఇంతటి అధికారము వారెట్లు సంపాదించిరా యని నాకచ్చెరువు కలుగుచుండును." అని అన్నారు. అది నిజమే! ఎందుకనగా వారి జీవితం, ఆచార్యత్వం, ఆర్థిక శాస్త్రంలో పునరన్వేషణ, శిష్యులకు శిక్షణాలలోనే గడిచింది. సాధకుని సాధన పరిపరి విధాలు. శ్రీరామనాథంగారు PUBLIC ENTERPRISE విషయంలో ఎన్నో పాఠ్య పుస్తకాలు, వ్యాసాలు, అన్వేషక గ్రంథాలను కూడా రచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయము లోనున్నప్పుడు సాహిత్యలోక కార్యక్రమములను నిర్వహించారు. ముఖ్యంగా "యువకన్య" అనే కావ్యనాటకము విద్యార్థులచే ప్రదర్శింపజేశారు.

శ్రీరామనాథం గారి ఈ కావ్య పరిపక్వతకు ఎంతటి శ్రమ, దీక్ష, త్యాగం చోటు చేసుకున్నాయో వారిద్వారానే వినాలి. ఒక ప్రక్క జీవనాధానికై ఆంగ్లవిద్యను అభివృద్ధి చేసుకుంటూ, మరోప్రక్క ఆత్మానందానికి, భాషాసేవకు, భక్తి సాధనకు కృషి చేసిన వారి జీవితం ఆదర్శప్రాయమైనది.

ఇక 'సన్నుతి' గురించి నా అభిప్రాయం: 'సంస్కృతంలో "సమ్యక్" అనే పదానికి అర్థం బాగుగా యని. ఈ పదానికి తరువాత ఏపదం కలిపి వాడినా ఆ పదానికి బలం వస్తుంది. క్రమంగా సమ్యక్ పదం నుండి "స" అనే అక్షరాన్ని తీసి మిగిలిన పదాలకు ముందు చేర్చి వాడటం ఆచారం అయింది. ఉదాహరణకు, "సంస్కృతము, సంస్కరణము, సంస్కృతి, సంసృతి, సంపూర్ణము" మొదలగునవి. 'సన్నుతి' అనగా "సమ్యక్ నుతము" (బాగుగా వర్ణించడం, బాగుగా పొగడటం). అందుకే ఆయన కవితలో వస్తువు "భగవంతుడు". ప్రకృతి వర్ణన ఎంతో సుందరంగా మలచి ఈ కావ్యానికో రసపుష్టి కలిగించారు. వీరి రచనలలో సంస్కృత సమాసాలు వాడినా - సామాన్య పాఠకులను విడిచి నేల విడిచి సాము చేయలేదు. ప్రత్యేకంగా సామాన్య మానవ సహజ భావాలకు ప్రాధాన్యత నిచ్చారు. 'సుప్రభాతం' అన్న పద్యభాగంలో ఆ ప్రభాత సమయంలో స్వామి దర్శన భక్తులకు ఎంత ప్రాధాన్యత సమకూర్చిందో, అప్పుడు వారి ప్రవర్తన ఎలావుంటుందో తెల్పారు.

"ఒత్తిడి" అన్న పద్యాల్లో పరమేశ్వరుని దర్శనానికై నిరీక్షణ, మానసిక భావన బాగా స్ఫురింపజేసినట్లున్నారు రచయిత. చక్కగా వర్ణించారు. "చదివింపు" అనే భాగంలో - భూమండలంలో సర్వస్వమూ నీదేకదా, - నీకు అప్పు - దానిని తీర్చడం అన్నది ఒకప్రక్క నవ్వు పుట్టించినా - భగవంతుని లీలలు అర్థం అయినట్లుండీ, అర్థంకాని అయోమయ ప్రశ్నగా మిగిలిపోయిందని, కోరికలను జయించలేని మానవుడు మనస్సును కోరికలందు కాని మనస్సును నీకు అర్పణ చేయలేక పోతున్నాడని, కనకాన్ని, కన్యని చూస్తే కుబేరునికైనా ఆశ కలుగుతుందని, అలాంటి ఆశలులేని నిర్మల, నిరాశామనస్సును నీకు అర్పణ చేస్తే అంతకంటే గొప్ప చదివింపు ఉంటుందా? అని అన్నారు.

"ఆదివరాహుడు" అనే పద్యభాగంలో - ఎంత సంపద ఆదాయంగా వస్తున్నా చాలదంటున్నావు - వడ్డీ లెక్కల్లో గట్టి గడుసువాడవు వెంకన్నా అని హేళన చేస్తూ, గోవిందరాజులు ఇంకెన్నాళ్ళు ఈ రాబడిని కొలవాలో అని అలసిపోతున్నాడు అని జాలితలుస్తూ, - కుబేరుని అప్పు తీరడానికి ఈ కలి కాలం సరిపోతుందో చాలదో అని ఈ ఆర్థిక శాస్త్ర పండితుడు లెక్కలు తేలక బాధపడిపోతున్నారు.

"నేరూపు" అనే పద్యభాగంలో శ్రీ వేంకటేశుని రూపాన్ని పరిపరి విధాల తలచి, చివరికి ఇలా అన్నారు. "నా మనస్థితి కల్పన ఎట్టులో అట్టే యే నకో అని. దైవరూపం ఒకప్పుడు ధగధగాయమానమైన బంగారు, రత్న, వజ్రాలతో ఎంతో ఆహ్లాదంగా, సుందరంగా - మరొకప్పుడు ఏ అలంకారాలు లేని నల్లరాయిలా కనిపిస్తుంది. - చూసేవి కళ్ళే అయినా ఆ చూపు మనస్సులో చూడాలి. అనే భావాన్ని అందించారు.

"విమాన వేంకటేశుడు" అనే పద్యభాగంలో, "తిరుపతి కొండపైన భక్తులు అందరూ స్వామి దర్శనం చేసుకునే అదృష్టానికి నోచుకోరు. అలాంటి వారు గర్భాలయానికి ప్రదక్షిణ చేసి - విమాన వేంకటేశ్వరుని దర్శించి తృప్తిపడుతారు. ఆప్రక్కనేవున్న పరమ భక్త శిఖామణి హనుమంతుని విగ్రహానికి కొందరు నమస్కారం చేసి వెళ్ళిపోతారట. ఎందుకు హనుమంతునికి అంత గుర్తింపు వచ్చిందంటే-" పరమ పవిత్ర రాఘవ జప స్మరణోద్భూత శక్తి శాలికిన్" — సంతతం.. రామనామ స్మరణా చేతనని. ఇక్కడ రాముడు (దేముడు) కంటే నామం గొప్పదని, రాముడికి + భక్తునికి తేడా లేదని - పైగా దేముడి భక్తుని కొలిస్తే దేముణ్ణి కొలిచినట్లేనని, దేముణ్ణి కొలవకపోయినా భక్తునికి నమస్కరిస్తే వాణ్ణి కొలిచినట్లే అన్న బహు భావ సంగమం తోస్తుంది.

ఇలా తరచుకుంటూ పోతే పుటలు, పుస్తకాలై పోతాయి. శ్రీ రామనాథం గారి కవితా చాతుర్య గరిమ అనంత సాగరం లాంటిది. ఆ కవితా సాగరాన్ని మథించే మనస్సును బట్టి బహుభావ సంపద లభిస్తుంది. అలాంటి సంపదలనందరికీ అందజేసే ప్రయత్నమే ఈ సన్నుతి కావ్య ముఖ్యోద్దేశ్యం. కవిరాజు ముఖంగా ఇందలి సొబగులు - సొగసులు వినాలంటే కనీసం 2, 3 రోజులు కవి సమావేశం మన సంఘీయులు ఏర్పాటు చేస్తే అందరికీ అందుబాటులో ఉండి ఈ కావ్య సొగసులు విరజిల్లాలని ఆశిస్తున్నాము. శ్రీ రామనాథం గారు తమ సంపూర్ణ సహకారం, అనుమతి అందిస్తారని ఆశ.

ఈ కావ్యం చదివాక నా మనస్సునందు కలిగిన భావలహరిని వాక్య రూపంలో పెట్టాను. దొసగులు దొర్లిన క్షంతవ్యుణ్ణి.

శ్రీరామనాథంగారి రచనలు కావలసినవారు వారి కుమారులు (శ్రీకృష్ణ వేమూరి (201) 249-8468 ని పిలవండి. వీరు చిత్రకళనభ్యసించారు. రామనాథంగారి శ్రీమతి, కుమారులు, కుమార్తె అందరూ కూడా లలితకళలయందు నేర్పుగలవారు.

— ఈశ్వర వేణుగోపాల్,
NEW BRUNSWICK, NJ

(ఈ సన్నుతి కావ్యంలోని పద్యాలను 1987లో తెలుగు జ్యోతిలో ప్రచురింపబడ్డవి. —————— కె.ర.)

చూపున్న పాట

ప్రూంతీగె కాళ్ళకు చుట్టుకుని కారెను బోతు ఆగిపోయినట్టు ఆ వేణునాదం విని విశ్వనాథం ఆగిపోయాడు.

జనప్రవాహం పైనుంచి వంతెన. దాని మీద రైలుపట్టాలు.

వంతెన గోడ కానుకుని ఒక గుడ్డిమనిషి.

అతని బండపెదవుల నానుకొని ఎప్పుడూ ఒక మురళి

ఆ మురళీ రంధ్రాల నుంచి కాటుక పొగలై. సర్పాలై జరజర పాకివచ్చే పాటలు.

విశ్వనాథానికి మోటారు సైకిలు చప్పుడులో ఆపాటలు ఎప్పుడూ వినిపించవు.

వంతెన పైనుంచి వెళ్ళిపోయే రైలూ ఆపేక్షించదు.

వంతెన కిందనుంచి ప్రవహించే జనమూ పట్టించుకోరు

మోటారు సైకిల్ మీద వెళ్ళిపోయే విశ్వనాథం ఎన్నడూ వినలేదు.

గుడ్డివాడి పాటలు గరికపూలై ఆ రోడ్డు నిండా గుట్టలు గుట్టలైతే విశ్వనాథం వాటిని తొక్కుకుంటూ వెళ్ళిపోతాడు.

గుడివాడి పాటలు సీతాకోకచిలుకలై మబ్బుల్లాగ వీధినంతా ఆవరిస్తే విశ్వనాథం వాటిని చీల్చుకొని వెళ్ళిపోతాడు.

ఒకరోజు వంతెనదగ్గర అతని మోటారు సైకిల్ ఆగిపోయింది.

చీదరించుకుంటూ ఆ సైకిలుకు స్టాండు వేసి నిల్చున్నాడు.

పైనుంచి చండాలంగా చప్పుడు చేస్తూ రైలింజన్ ఒకటి వెళ్ళిపోయింది.

దూరంగా వున్న ఏదో చెట్టు మీద ఒక కోకిల "న్యూసెన్సు"గా కూస్తున్నది. దానికి తోడు.

-ఈగుడ్డిగాడిదకొడుకొకడు.... ఫ్లూటు అంటారు గావోసు— ఖాకీపేంటు జేబులోంచి అతను ఖాకీ సిగరెట్టు తీసి వెలిగించి ఖాకీ పొగ వదిలాడు.

గుడ్డి మనిషి వేణువులోంచి ఒక పాముచ్చి విశ్వనాథాన్ని చటుక్కున కుట్టింది.

ఉలిక్కిపడ్డాడతను.

-గుడ్డి లంజికొడుకు వాయిస్తున్నది ఏ పాట?

గద్దరుగాడి పాట!

అమ్మనాకొడక

నక్సలైటు నాకొడక-

దోపిడీచెయ్యటం కాడ్నుంచి అడుక్కునే వన్లో కూడా మీరే దొచ్చుకుపోయేరన్న మాట.

విశ్వనాథం చరచర నడుస్తూ ముసలాడి దగ్గరకు వెళ్ళాడు.

"ఎంరోయ్... గుడ్డి నా కొడకా...."

అని పిలిచాడు.

గుడ్డి మనిషి అది వినలేదు.

"నీ పాటా పాడుతున్నమూ

నీ ఆటా ఆడుతున్నమూ...." అంటోంది మురళి.

వంగి అతని చేతిలోని మురళి లాక్కుందామనుకుని. —మనకి దేవుడిచ్చిన కాళ్ళుండగా చేతులెందుకు పాడుచేసుకోవాలి— అనుకుని ఎర్రబూటుతో ఆ మురళిని కదిపేడు.

ఆ బూటు మడమ గుడ్డిమనిషి గడ్డానికి తగిలింది.

గుడ్డికళ్ళ గుహల నుంచి చీకటి చిమ్ముకొచ్చింది.

అతను భయంగా కంగారుగా లేచి నిల్చున్నాడు.

చేయి ముందుకు చాస్తూ—

"ఎవరది.... ఎవరది...." అని పిరికిగా, భయంగా అన్నాడు.

"నీ అమ్మ మొగుడిన్ని.... గుడ్డి నా కొడకా.... ఏం పాటలు పాడుతున్నావురా? కాళ్లేకులు విరిచీగలను...."

గుడ్డి మనిషి నిజానికి పుట్టుగుడ్డి. వాడికి వెలుతురంటే తెలీదు. మనుషుల ఆకారం తెలీదు. జంతువుల ఆకారం తెలీదు. కాని కుక్కాస్తే, పోలీసొస్తే అతనికి ఎలాగోగాని తెలిసిపోతుంది. వచ్చినవాడు పోలీసని అతనికి తెలిసిపోయింది.

"పోలీసా?" అని అతను భయంగా అడిగాడు.

విశ్వనాథానికి అనుమానం గట్టిపడిపోయింది.

"నన్ను చూడగానే పోల్చేసేవు.... అంటే నువ్వు నిజంగా గుడ్డోడివి కాదన్న మాట...." అన్నాడతను.

"చూడగానే కాదు బాబు.. నాకు చూపే లేదు. చప్పుడుబట్టి పోల్చేను...." అన్నాడు గుడ్డిమనిషి దండం పెడుతూ.

దండవాయిలు దండాలకి కొంత తగ్గుతారు. విశ్వనాథం తగ్గి— "నువ్వు అడుక్కుతినే నాకొడుకువా కాదా?" అని అడిగాడు.

"అడుక్కొనే తండ్రీ. నేను ఈ ముర్లి వాయిసాను.... దయగలతండ్రులు పావలా బేడా ఇస్తారు...."

"వాయించుగానీ..చక్కా దేవుడి పాట లంటాయి అవి వాయించుకో.. ఇలాంటి నక్సలైటు పాటలుగానీ పాడేవంటే దావ దొబ్బుతాను." అన్నాడు విశ్వనాథం గుడ్డి మనిషి కంటిముందు చూపుడువేలు ఆడిస్తూ.

గుడ్డిమనిషి మాట్లాడలేదు.

విశ్వనాథం అక్కడ్నుంచి ఒచ్చేసేడు.

విశ్వనాథం బుస్సుమన్నాడు.

"నేను సీరియస్‌గా అడుగుతుంటే నీకు నవ్వొస్తున్నాదిరా లంజకొడకా" అన్నాడతను-

"పావలాబ్బులిచ్చి మీరేపాట పాడమంటే ఆపాట పాడతానండి" అన్నాడు గుడ్డిమనిషి చాలా మృదువుగా విశ్వనాథం చేయి విడిపించుకుంటూ-

"మరైతే నువు వాయిస్తున్న పాటకి డబ్బులు ఎవరిచ్చేరు....మావో సేటుంగ్ ఇచ్చేడా? చారుమజుందారిచ్చేడా... నీఅమ్మా మొగుడిచ్చాడా? చెప్పు లంజాకొడకా? ఏ లంజాకొడుకు నీకు డబ్బులిచ్చి ఈచెండాలపు పాటలు పాడిస్తున్నాడు...." అనిచాలా కటువుగా అడిగాడు.

"ఈ పాటలు మంచియి గావా తండ్రీ?" అని ఆ గుడ్డి మనిషి నెమ్మదిగా అడిగాడు.

"కావమ్మా.. నువునుంచిపాటలు పాడితే నేనెందుకు తిడతానమ్మా. నువ్వు శ్రీవెంకటేశ ఈశా . పాట వాయించు. గవర్నమెంటుతో మాట్లాడి నీకు భత్యం ఇప్పిస్తాను. మా పోలీస్‌స్టేషన్ ముందుకూచ్చుని రోజూ నువు దేవుడి పాటలు పాడు నీకు ఎన్ని డబ్బులొస్తాయో చూసుకో. ఆ డబ్బులు పెట్టి నువ్వు ఒక్క రిక్షా కొనుక్కొని ఊర్లోకి ఎక్కడ బడితే అక్కడికి వెళ్ళి అడుక్కోవచ్చు నీ బతుక్కి ధోకా వుండదు. నీ మంచి కోరే నేనిదంతా చెబుతున్నాను.... నువ్వు భలేగా వాయిస్తావు మురళి. అసలు మురళి దేవుడిదిగదా. శ్రీకృష్ణుడిది. నువు దాన్ని తీసుకెళ్ళి గద్దర్ గాడి చేతికిస్తే ఎలాగ?" అన్నాడు విశ్వనాథం.

"గద్దర్ ఎవరండీ?" అని గుడ్డిమనిషి అడిగాడు.

"వాడొకడున్నాడ్లే.... తెలుసుకోవడం నీకు మంచిది కాదు....అసలు నీకాపాటలెలా గొచ్చురా?" అనడిగాడు విశ్వనాథం.

"మా మురికి పేటలో ఆలకించేనండి.."

విశ్వనాథం తలూపాడు-"అదీ కథ.... అందికే మురికిపేటలు లేకుండా చేసీయాలి. మురికంటే పెంటకదా? పేదగదా? పేదంటే సత్తువుగదా. అక్కడ ఈ పాటలు నాటేస్తాయి. అసలు అందరూ మేడల్లో వుంటే ఈ దేంజరుండదు...."

నలని బండ పెదాలు సాగేయి. వాటి వెనుక తెల్లని పళ్ళవరుస మెరిసింది.

"అవునుబాబూ...." అన్నాడు గుడ్డివాడు.

మరో నాలుగురోజులు పోయినతర్వాత ఆ దోవన వస్తుంటే ఆ గుడ్డిమనిషి మురళి వాయిస్తూండటం కనిపించింది.

-'మన శిశువు ఏటి వాయిస్తున్నాడో సూద్దారి.' అనుకుని అతను మోటార్ సైకిల్ ఆపు చేశాడు.

"దండూ దండూకు నేను ఎర్ర జండ నౌదు

భారతీ గిరియాల

కూలినా లన్నాలు

నా కూలీనాలన్నాలు

దండుల్లేరంగో

దండూడు దండూ నేను ఎర్ర జండ నౌదో....

శతగాత్రంతో మురళి పాడుతోంది.

విశ్వనాథం పళ్ళు విప్పాడు.

సైకిల్ స్టాండు వేసి, గుడ్డివాడి రెక్క పట్టుకొని అధాట్టున పైకి లేపేడు. వళ్ళంతా తూట్లు పడిన వెదురు ముక్క కింద మట్టిలో పడిపోయింది.

"పదరా స్టేషన్కి.... నీ గుడ్డికళ్ళు పీకేయకపోతే నేను పోలీసునై పుట్టలేదు.." అన్నాడు విశ్వనాథం.

గుడ్డికళ్ళనో, అందులో నుంచి చుంచెలుకల్లాగ తొంగిచూస్తున్న భయాలనో దాచడానికి అతని రెప్పలు రెక్కలు రాల్చేయి.

బండ పెదాలు భయంగా రోకలిబండల్లాగ ముడుచుకున్నాయి.

"ఎందుకండి బాబు ..." అన్నాడు గుడ్డి మనిషి.

"మొన్న నీకేం చెప్పేన్రా?"

గుడ్డివాడు పెదాలతో గాలి మాత్రం వూదగలడు అది మురళి గొంతులో మాత్రం శబ్దమౌతుంది. శక్తిమంతమౌతుంది.

అందువల్ల అతనేమీ అనలేదు.

"దేవుడిపాటలు పాడమన్నానా లేదా?" అని కోపంగా అడిగాడు విశ్వనాథం.

గుడ్డిమనిషి వెర్రినవ్వు నవ్వాడు.

టివ్వి టివ్వి టివ్వి టివ్వి ట్టిట్

టివ్వి టివ్వి టివ్వి ట్వీట్

అని అరుచుకుంటూ ఒక తీతిక ఎగిరిపోయింది.

"విన్నావా?" అన్నాడు విశ్వనాథం.

"అవునండి . తీతిక...." అన్నాడు గుడ్డిమనిషి కూర్చొంటూ.

"అదే.. అన్నరు. నువు గద్దరుగాడంటే ఎవడని అడిగేవుగదా. గద్దర్ అంటే తీతిక...." అన్నాడు విశ్వనాథం.

"తీతిక కూస్తే ఎవరికో కీడు మూడిందంటారండి." అన్నాడు గుడ్డి మనిషి వేణువు కోసం తడుముతూ.

"అవును మరి అపశకునం...."

"అంటేఏ లంజకొడుకో నస్సాడన్నమాటే గదండి" అన్నాడు గుడ్డి మనిషి దొరికిన వేణువును ఇడి చేత్తో అందుకుని ఇసుక దులుపుతూ.

"అపునుగాని నువు రఘురామయ్యగారి 'రామనీల మేఘశ్యామా' వాయించవా...."

అని అడిగాడు విశ్వనాథం.

"నాకు రాదండి"

"నేను నేర్పుతాను"

"నేరిస్తే రాదండి పాట.... మనం ఇనీ సరికి పాట మనల్ని తగులుకోవాలండి.... అదండి పాటంటే.. ఆ తీతిక పాట తగులుకుంటాదండి ..." అన్నాడు మొస్సు పెదాలకి పేద వేణువు చేర్చుతూ.

"పోనీ నీకొచ్చిన పాట పాడు దేవుడి పాట." అన్నాడు విశ్వనాథం.

గుడ్డి మనిషి ఊపిరి పీల్చుకుని వూదటం ప్రారంభించాడు.

"నల్రెంక సెట్టు కింద నరుడో
భాస్కరుడో
నువు కన్నెర్ర చేస్తివయ్యా నరుడో
భాస్కరుడో
బర్రెంక సెట్టుకింద నరుడో భాస్కరుడా
నువు బందూకు బట్టివయ్యా నరుడో
భాస్కరుడా ."

అని ప్రారంభించేడతను.

పాట అగరొత్తి పొగలాగ సాగుతోంది,

పాట మందార కొనలాగ ఊగుతోంది.

పాట రాతి గోడలోని మర్రి మొలకలాగ పెరుగుతోంది.

సగం అయ్యేసరికి విశ్వనాథానికి తెలిసిపోయింది-

గభాలున మురళి లాక్కున్నాడు.

"నిజంచెప్పు..నువునక్సలైటువుకాదూ?"

"నక్సలైటంటె ఏటి బాబూ?"

"నువు కమ్యూనిస్టువు గాదూ?"

"కమ్యూనిస్టంటే ఏటిబాబూ?"

"ఏమీ కాకుంటే ఈ పాటలెందుకు పాడుతున్నావు...."

"అవంటే నాకిష్టం కాబట్టి...."

"ఎందుకని?"

"తెలీదు"

"నీ కిష్టమైతే అయిందిగానీ నాకు ఇష్టం లేదు. నువు మరోసారి పాడావో నరికేస్తాను. పెదాలు చీల్చేస్తాను జాగ్రత్త.... నా కొడకల్లారా....నరికేస్తానుజాగ్రత్త...."

అని కేకలేసి చేతిలోని మురళి నేల మీద పడేసి బూటుకాలితో చెడామడా తొక్కాడు.

బూటుకింద నలిగిన వేణువు చిట్లింది. దాని గాలి రంధ్రాల నుంచి ఇంత నెత్తురు కారింది.

కళ్ళు ఇంతలు చేసుకుని చూసేడు విశ్వనాథం.

చిట్లిన వేణువు నుంచి రక్తం స్రవిస్తోంది....ఆగకుండా....

అది ఇసుకలో ఇంకకుండా ధారకట్టింది.

ధార ఒక రక్తపొడ పాము లాగ సాగింది.

విశ్వనాథం భయంగా వెనక్కి అడుగులు వేశాడు.

ఆ ధార అతనికేసి సాగింది.

అది అంతకంతకు పెద్దదయింది.

అతనికి దగ్గరయింది.

విశ్వనాథానికి భయమయింది.

గభాలున మోటారు సైకిల్ స్టార్టు చేశాడు.

స్టార్టుచేసిన సైకిల్ గుర్రంలాగ ఒక దూకు దూకింది.

పగపట్టిన పాములాగ ఆ నెత్తుటి ధార అతని వెంటపడింది.

అది సన్నగా మొదలై, బలపడి, వెడల్పయి, పెనువేగంతో పరిగెడుతోంది.

ముందు విశ్వనాథం మోటారు సైకిల్

సృష్టికి పూర్వం భూమికాని, ఇతర గ్రహాలు కానీ ఏవీ లేవు. ఒక్క నీరు మాత్రమే వుంది. అప్పుడు శ్రీ మహావిష్ణువు జలార్ణవంపై మర్రి ఆకు శయ్యగా పడుకుని వున్నాడు. ఆయన నాభి నుంచి కమలం పుట్టింది. దాంట్లోంచి బ్రహ్మ పుట్టాడు. ఆయన పద్మంలోనే వుండి వేదాలు పఠిస్తూ ధ్యానంలో మునిగిపోయాడు. ఆ సమయాన శ్రీ మహావిష్ణువు రెండు చెవుల నుంచి మాలిన్యం వెలువడింది. దాంట్లోంచి మధుకైటభాసురులు పుట్టినట్టు దేవీ పురాణంలో వుంది.

నాభీ కమలంలో మహావిష్ణువు సృష్టించిన

# మధుకైటభులు

రెండు నీటి చుక్కలు వున్నాయి. అందులో ఒకటి తేనె కంటే తియ్యగా అమృతంలా వుంది. దాంట్లోంచి మధు అనే రాక్షసుడు పుట్టాడు. వాడు తమోగుణుడు. రెండవది చాలా గట్టిగా వుంది. దాంట్లోంచి కైటభుడు జన్మించాడు. అతను రజో గుణుడు. వాళ్ళిద్దరూ నీళ్ళలో పుట్టి నీళ్ళలో పెరిగారు. గర్వంగా, పొగరుగా నీటిపై నడుస్తూ ఈ జలమెలా వచ్చిందని తీవ్రంగా ఆలోచించారు. అప్పుడు వారికి దేవి ప్రత్యక్షమై వాగ్బీజ మంత్రం ఉపదేశించింది.ఆ మంత్రం ఉచ్చరిస్తూ వాళ్ళిద్దరూ దేవిని గూర్చి తపస్సు చేశారు. దేవి సాక్షాత్కరించి ఏం వరం కావాలో కోరుకోమంది. ''మేము కోరినప్పుడే మాకు మృత్యువు రావాలి. అప్పటి వరకూ మాకు ఎవరి వల్లా భయం వుండకూడదు'' అని ఆ రాక్షసులిద్దరూ కోరుకున్నారు. దేవి సరే నంది.

స్వచ్ఛంద మరణం లభించిందన్న గర్వంతో మధుకైటభులు జల జంతువులను వేధిస్తూ ఎదురులేకుండా ప్రవర్తించారు.

అలా జరుగుతుండగా ఒకసారి మధుకైటభులిద్దరూ ఆదివిష్ణు నాభి కమలంలో కూర్చుని వేద పఠనం చేస్తున్న విరించిని చూశారు. సామ, అధర్వణ, యజు, ఋగ్వేదాలను నాలుగింటినీ ఆయన నుంచి తస్కరించి పాతాళంలో దాక్కున్నారు. మధుకైటభులను పట్టుకోవాలని బ్రహ్మ పరిగెత్తి వెంబడించాడు. ఆ రాక్షసులు తిరగబడ్డారు. దానితో బ్రహ్మ భయపడి మహా



విష్ణువును స్తుతించి ఆయనను యోగ నిద్ర నుంచి మేలుకొలిపాడు.

బ్రహ్మ కోరిక మేర శ్రీ మహావిష్ణువు మధుకైటభుల మీదకు యుద్ధానికి వెళ్ళాడు. ఒకరి తరువాత ఒకరుగా రాక్షసులు విష్ణువుతో తలపడ్డారు. చివరికి విష్ణువే అలసి సొమ్మసిల్లాడు.

దేవి వరం కారణంగా మధుకైటభులకి ఎవరి చేతిలోనూ మరణం లేదని గ్రహించి శ్రీ మహావిష్ణువు దేవిని ప్రార్థించాడు. దేవి ప్రత్యక్షమై ''మధుకైటభులకు స్వచ్ఛంద మరణం నేనే అనుగ్రహించాను. కనుక వారిని ఎవరూ చంపలేరు. మోసంతో సంహరించటమొక్కటే మార్గం'' అని ఉపాయం చెప్పింది.

విష్ణువు సంతోషించి ఏమీ తెలీనట్టు మధుకైటభుల్ని పిలిచి ''మీ శక్తికి మెచ్చాను. ఏదైనా వరం కోరుకోండి'' అన్నాడు.

ఆ రాక్షసులిద్దరూ విరగబడి నవ్వి ''మేమే నీకు వరమిస్తాం.కోరుకో'' అన్నారు.

''మిమ్మల్ని చంపనివ్వండి'' అన్నాడు విష్ణువు.

వాళ్ళు అందుకు అంగీకరించి ''నీళ్ళు లేని చోట మమ్మల్ని చంపు'' అన్నారు. విష్ణువు సరేనని వాళ్ళని తన ఊరువుల మీద పెట్టుకుని చంపబోతే ఆ మహా రాక్షసులు తమ శరీరాలను పెంచారు. వాళ్ళకి శ్రీ మహావిష్ణువు శక్తి తెలీదు. విష్ణుమూర్తి కూడా తన తొడలు పెంచి పెంచి పెద్దవి చేసి సువిశాలమైన భూమిలా చేశాడు. మధుకైటభులు మళ్ళీ వెయ్యి యోజనాల మేర తమ శరీరాలను పెంచారు. విష్ణువూ తన ఊరువులను పెంచాడు. పెరిగిన ఆయన ఊరువుల కింద నీరు వుండిపోయింది. చుట్టూరా ఎటు చూసినా నీటి చుక్కలేదు. అప్పుడు శ్రీ మహావిష్ణువు మధుకైటభుల్ని సుదర్శనచక్రంతో సంహరించాడు. వారి మేదస్సు సముద్రమంతటా పడింది. అది గట్టి పడి భూమిగా మారింది. మేదస్సు (మేదస్సు అంటే క్రొవ్వు)తోకూడినది కనుకనే భూమిని 'మేదిని' అని కూడా అంటారు. మేధస్సు అంటే తెలివి.

మధుకైటభులకు జన్మించినవాడు దుంధుడు. అతను ఉజ్జాలకం అనే అడవిలో ఇసుక పొరల కింద నివసిస్తుండేవాడు. ఇక్ష్వాకు వంశానికి చెందిన కువలయాశ్వుడు అనే రాజు దుంధుడ్ని సంహరించినట్టు మహాభారతం వన పర్వంలో వుంది. కువలయాశ్వుడిని అందుకే దుంధుమారి అని కూడా పిలుస్తారు.

మధుకైటభులు తరువాత జన్మలో ఖరుడు, అతికాయుడుగా పుట్టారని కంబరామాయణంలో వుంది.

—ప్రయాగ రామకృష్ణ




—హాస్యప్రియ నుండి కృతజ్ఞతలతో

మూడున్నర పాట

(ముకుంద)

వెనకాల ఆ నెత్తుటి ప్రవాహం
పాములాగ అది అతన్ని వెంటాడుతోంది
చిట్లిన వేణువు అక్కడే వుండి నెత్తురు స్రవిస్తోంది.
నిరంతరం
అవిశ్రాంతంగా.

(మార్కెజ్ మీద ప్రేమతో)

—కె.ఎస్.వై. పతంజలి

# తారలేమంటున్నారు?

సినిమా రంగం 'పూలపాన్పు' వంటిదని, 'భూలోక స్వర్గం' అని చాలా మంది భావం. కాని చిత్రసీమలోని అనుభవజ్ఞులు ఇందుకు అంగీకరించరు. సుఖ సంతోషాల మాట అలా వుంచి, కష్ట సుఖాలు, అవకాశాలు, వ్యాపార ధోరణులు, శ్రమలు మున్నగు వాటిని గురించి ఆలోచించినప్పుడు 'భూలోక స్వర్గం'లా కనిపించే ఈ చిత్రసీమలో సాధక బాధకాలు కూడా ఎన్నో వున్నాయని, ఈ రంగం బయటి వారికి ఎంతో 'గ్లామర్'గా కనిపిస్తుందని చెపుతారు.

లలిత కళల సమ్మేళమైన చిత్రసీమలో ఆయా కళాకారులు ఎన్నో ఆశలతో ప్రవేశిస్తారు. వీరు ఇక్కడి పరిస్థితులకు, అవకాశాలకు, వ్యాపార ధోరణులకు కట్టుబడిపోయి, విధిలేక తమ ఆశయాలను పరిమితం చేసుకోవాల్సివస్తుంది. చేపట్టిన వృత్తిలో మరేదైనా సాధించాలని ఆరాటపడుతుంటారు వీరు. ఈ సందర్భంగా కొందరు అగ్రశేణి తారల భావాలను తెలుసుకుందాం.

## శ్రీదేవి

నేను 'బాలతార'గా సినిమాలలో ప్రవేశించిన కొంత కాలం తరువాత నా దృష్టి నృత్యాలపై మళ్లింది. అందులో ఎంతో కృషి చేశాను. ఆ సమయంలో నాలో ఓ కోరిక బయల్దేరింది. వివిధ శాస్త్రీయ నృత్య రీతులలో కృషి చేసి జాతీయంగానే కాకుండా, అంతర్జాతీయంగా కూడా 'ఉత్తమ నృత్య కళాకారిణి'గా పేరు సంపాదించుకోవాలనుకున్నాను. అదే సమయంలో నాకు నాయికగా నటించే ఎక్కువగా అవకాశాలు రాసాగాయి. అలా తెలుగు, తమిళ చిత్రాలలో నాయికగా స్థిరపడ్డా. ఈ చిత్రాల ఒత్తిడివల్ల నృత్య కళాకారిణిని కావాలనుకున్న నా కోరిక క్రమంగా వెనుకంజ వేసింది. తరువాత హిందీ రంగంలో ప్రవేశించాను. అక్కడ కూడా నేనూహించిన దాని కంటె మించిన ఆదరణ లభిస్తూ వస్తున్నది. ఇందువల్ల నాకోరిక తీరని కోరికగానే మిగిలిపోయింది. అయితే, నటనా రంగంలో సరైన గుర్తింపు లభించినందుకు ఎంతో సంతృప్తిగా వుంది.

నాకు మరో రంగంలో ప్రవేశించాలన్న ఆలోచన గాని, అందుకు తగ్గ సమయంగాని ప్రస్తుతం లేదు. భవిష్యత్తు గురించి ఎలాంటి జోస్యం చెప్పదలుచుకోలేదు'' అని శ్రీదేవి చెప్పింది.



'ఆఖరిపోరాటం'లో శ్రీదేవి

## జయప్రద

''చిత్రసీమలో నేను ప్రవేశించినప్పుడు అగ్రశేణి నాయికగా ఆదరించబడాలని ఆశించాను. నా ఆశయానికి మించిన అవకాశాలను సినిమా రంగం ఇచ్చి ప్రోత్సహించింది. నిజానికి నేను హిందీ రంగంలో ప్రవేశించాలని, ప్రవేశిస్తానని తొలుత ఎంత మాత్రం ఊహించలేదు. అలాంటి ఆలోచన కూడా అప్పట్లో రాలేదు. అయితే నాయికగా స్థిరపడ్డాక నేనెందుకు హిందీలో నటించ కూడదు, అనే కోరిక బయలుదేరింది. అందుకు తగ్గ అవకాశం రాగానే ప్రవేశించాను. అక్కడ కూడా తృప్తి మేరకు అవకాశాలు లభించాయి. అయితే ఎంత కాలంగా పలు భాషా చిత్రాల్లో నటించినా 'ఉత్తమ నటి'గా ప్రభుత్వంచే అవార్డు పొందలేకపోయానే అని ఆలోచిస్తుంటాను. ఇప్పటి వరకు అలాంటి పాత్రలలో నటించలేకపోయినందుకు నటిగా కొంత అసంతృప్తి మాత్రం వుంది.

ఇప్పుడు మరో కొత్త కోరిక కలిగింది. కళాత్మక, సాంకేతిక విలువలతో కూడుకున్న ఓ చిత్రానికి దర్శకత్వం వహించాలనుకుంటున్నాను. జాతీయ స్థాయిలోనే కాకుండా వీలైతే అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు పొందే విధంగా ఓ 'ఆర్ట్ ఫిలిం'ను రూపొందించాలనే ఆశయంతో వున్నాను'' అని జయప్రద తెలియజేసింది.



... జయప్రద

## 'సెంటిమెంట్స్‌కి లొంగిపోతాను!' —రజని



రజని

''ఒక్కొక్కసారి ఎంతో పెద్ద పెద్ద విషయాల్ని పట్టించుకోకుండా కేర్‌లెస్‌గా వుంటాను. అదే అతి చిన్న విషయానికి ఎంతో విచారపడుతుంటాను. అదే నాలో పెద్ద వీక్‌నెస్'' అని చెప్పింది అందాల యువతార రజని.

ఆమె తొలుత కొంచెం ముభావంగా వుంటున్నట్టు అనిపిస్తుంది కాని తెలిసిన వారు, పరిచయస్థులు కలిపితే ఎంతో సరదాగా మాట్లాడుతుంది. తెలుగు ఎంతో సరళంగా మాట్లాడే రజని మాటల్లో అక్కడక్కడ ఇంగ్లీషు పదాలు దొర్లుతుంటాయి. అవి కూడా చక్కని 'కాన్వెంట్ యాక్సెంట్''లో వుంటాయి.

''ఇటీవల మీరు శృంగారాన్ని ఎక్కువగా ప్రదర్శిస్తున్నారని కొందరు అంటున్నారు. దీనిపై మీ కామెంట్?''

''శృంగారమైనా, డాన్స్ అయినా, యాక్టింగ్ అయినా ఆయా రోల్‌కు

(ప్రక్క పేజీలో)

## భానుప్రియ

"నాకు లోకజ్ఞానం తెలియనంతటి పసితనంలోనే అంటే నాలుగేళ్ళ వయసులోనే కాళ్ళకు గజ్జె కట్టాను. ఇది మా అమ్మగారి ప్రోత్సాహం వల్ల జరిగింది. ఒక ప్రక్క నృత్యాల్ని అభ్యసిస్తూ,మరో ప్రక్క చదువు కొనసాగించాను. అప్పుడే కొన్ని కొన్ని ప్రాంతాలలో నృత్య ప్రదర్శన లివ్వడం కూడా జరిగింది. నృత్య కళాకారిణిగా పేరుపొందాలన్న కోరిక అప్పట్లో వుండేది.

ప్రసిద్ధ నృత్య కళాకారిణులైన పద్మిని, వైజయంతిమాల వంటివారు, సినిమాల్లో ప్రవేశించి మరింత పేరు పొందారు కదా! ఈ నృత్య శిక్షణ అనంతరం చిత్రాలలో నటిస్తే ఎలా వుంటుంది? అని మాట వరసకు అమ్మతో అన్నాను. నీ ఇష్ట ప్రకారం చేయమని అమ్మ సలహా ఇచ్చి, ప్రోత్స హించారు. ఒకసారి నా నాట్య ప్రదర్శ నను చూసిన నిర్మాత నన్ను సినిమాల్లో నటించవలసిందిగా కోరారు. ఆ విధంగా చిత్రాల్లో ప్రవేశించిన నాకు నృత్య శిక్షణ ఎంతో ఉపయోగపడు తున్నది.

తెలుగులో నాయికగా ఆదరణ పొందుతున్న నాకు అనుకోకుండా హిందీ రంగం ప్రోత్సాహం కూడా లభిస్తున్నది. ఆ విధంగా జాతీయ స్థాయిలో తారగా ప్రవేశించినందుకు ఎంతో ఆనందంగా వుంది. నటనలో కృషి చేయడమే తప్ప. ఇతర రంగాలలో ప్రవేశించాలన్న ఆసక్తి ఇప్పట్లో నాకు లేదు అని భానుప్రియ చెప్పింది.



'యముడికి మొగుడు'లో చిరంజీవి, రాధ



'స్వర్ణకమలం'లో భానుప్రియ

## రాధ

"నేను చిత్రసీమలో అనుకోకుండా ప్రవేశించాను. చదువుకుంటున్న రోజుల్లో నాకీ అవకాశం వచ్చింది. సరదా కోసం ఓ మలయాళ చిత్రంలో నటించాను. ఇది చూసిన దర్శకుడు భారతీరాజా నన్ను నాయికగా తమిళ చిత్రసీమకు పరిచయం చేశారు. అప్పటినుంచి నాకు విరివిగా అవకాశాలురావడంతో చదువుకు స్వస్తి చెప్పాను.

చిత్ర సీమలో ప్రవేశించినప్పటి నుంచి నటనకే అంకితమైపోయాను. వేరే ఏ ఇతర రంగాలపై ఆసక్తి చూపడం లేదు. ఎందుకంటే అందుకు తగినంత సమయం చిక్కడం లేదు. నాయికగా తెలుగు, తమిళ రంగాల్లో ఆదరించ బడు తున్నందుకు ఎంతో ఆనందంగా వుంది. మరో జన్మంటూ వుంటే మళ్ళీ ఇలాగే పుట్టాలన్నంత ఆసక్తిగా ఈ వృత్తి వుంది.

నటీమణుల వ్యక్తిత్వ జీవితాలను గురించి కొందరు అసహ్యకరమైన వదంతులు పుట్టించి నప్పుడు నాకెంతో బాధ అనిపిస్తుంది" అని చెప్పింది రాధ.

— కౌండిన్య

తగ్గట్టుగానే వుంటుంది. అంతకు మించి ప్రదర్శించాల్సిన అవసరం ఎవరికి మాత్రం ఎందుకుంటుంది? మీరే చెప్పండి" అంటూ రజని చిరునవ్వు నవ్వింది.

"ఇక్కడ మీకో విషయం చెబుతాను. ఈ విషయం మీ రెండుకడిగారో నాకు తెలుసు "తమిళంలో 'ఇలమై కాలంగల్' అనే చిత్రంలో ఒక సందర్భంలో స్విమ్మింగ్ డ్రెస్ ధరించాల్సి వచ్చింది. అందుకు మొదట నేను ఒప్పుకోలేదు. అప్పుడు ఆ చిత్ర దర్శకుడు నన్నెలా ఒప్పించారో తెలుసా! 'నాకు నీ వయసు కూతురుంది. మరో ఉద్దేశంతో కాకుండా సన్నివేశపరంగా అది అవసరం. అందువల్ల చేయాలమ్మా' అని అడిగారు. అంతే! ఆ చిత్రంలో స్విమ్మింగ్ డ్రెస్ ధరించక తప్పలేదు. అలాంటి సెంటిమెంట్స్‌కి నేను లొంగిపోతాను" అంది సూటిగా రజని.

"ఈ సెంటిమెంట్స్‌తోపాటు నాలో సెన్సిటివ్‌నెస్ కూడా ఎక్కువే. నాకు తెలిసినవారు, ఫ్రెండ్స్ అనుకోకుండా నన్ను నిర్లక్ష్యం చేస్తే నేను భరించలేను. ఆ రోజంతా ఆవేదన చెందుతాను. ఇందుకు సంబంధించిన సంఘటనలు అప్పుడప్పుడు నాకు షూటింగ్స్‌లో ఎదురవుతూనే వున్నాయి. నాలో ఎంత సెన్సిటివ్‌నెస్ వుందో అంతే సెంటిమెంటలిస్టును కూడా" అని తనను గురించి చెప్పుకుంది రజని.

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:

1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

**Livingston Pediatrics**
(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

****************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
****************************************

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE.<br>NEW BRUNSIWCK<br>NJ 08901 | 85 BRUNSWICK WOOD DR.<br>EAST BRUNSWICK<br>NJ 08816 |
| (201) 246-7171 | (201) 238-6644 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE

PAUL R. RAJAN

ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991
Member of NJ & NY Bar

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

**OBSTETRICS AND GYNECOLOGY**

BY APPOINTMENT

**330 Livingston Avenue**
**(Professional Building)**
**New Brunswick, NJ 08901**

# గిరీశం పునరాగమనం: నాటిక: మురువాడ రాజేశ్వరరావు

SUMMERDALE, N.J.

గిరీశం నిలబడి పేపరు తిరగేస్తూ మధ్యలో అటూ యిటూ చూస్తూ వుంటాడు. రామప్పంతులు అటువేపు వెళ్తూ గిరీశాన్ని చూసి.......

రామ: (తనలో) ఎవరదీ? ఈ ఊరికి కొత్తలాగ కనిపిస్తున్నాడు. వ్యవహారం చూస్తే పెద్దమనిషి లాగ కనిపిస్తున్నాడు. ఏదేనా కోర్టు వ్యవహారమేమో! ఓ పట్టు పట్టి చూద్దాం...
(పైకి) ఎవరు బాబూ మీరు?

గిరీ: Who is it? Mr. Ramappa Pantulu?

రామ: అది నా పేరే. తమరెవరో శెలవిచ్చారు కారు. ఏదేనా కోర్టు వ్యవహారంలో మా ఊరొచ్చారా? నాకే ఊళ్ళో పరపతి చాలానే ఉంది. కోర్టు క్లర్కు మా వాడే... దొంగసాక్ష్యాలు సంపాదించటంలో నాకు నేనే సాటి...

గిరీ: (చిరునవ్వు నవ్వుతూ) మీరు నన్ను గుర్తుపట్టినట్టు లేదు. I am Girisam.

రామ: (నిర్ఘాంతపోయి) యెవరు? యెవరన్నావు? గిరీశమా? గిరీశమే! నువ్వు ఈ ఊరు వొదిలి పారిపోయి ఎన్నాళ్ళయింది... దాదాపు పదేళ్ళవుతుంది. ఎక్కడున్నావిన్నాళ్ళూ?.. నాకు తెలుసు. ఈ పదేళ్ళూ ఏదో జైల్లో గడిపుంటావు.

గిరీ: డామిట్! How Insulting. నన్ను జైల్లో పెట్టేరంటారా? మీ మీద పరువు నష్టం దావా వేస్తాను.

రామ: ఉన్న మాటంటే పరువు నష్టం ఎలాగౌతుందీ?

గిరీ: ప్రస్తుతం నా సంగతి మీకు తెలీక అలాగంటున్నారు. అసలు సంగతి తెలిస్తే కళ్ళు తిరిగి ధామ్మని పడిపోతారు.

రామ: యేవిటి అసలు సంగతి? హైక్లాసు ముండెవర్తేనా ఉంచుకుందా ఏఁవిటి నిన్ను?

గిరీ: పదేళ్ళక్రితం హైదరాబాదులో ఒక అప్సరస నన్ను ప్రేమించి, మోహించి తనతో అమెరికా తీసుకపోయింది.

రామ: ఎక్కడికీ!!!

గిరీ: విజీనారం కన్నా పెద్ద ఊరు తెలీని మీకు అమెరికా యేం తెలుస్తుందీ? అమెరికా అనేది చాలా గొప్పదేశం. సప్త సముద్రాలూ దాటాలి.

రామ: సముద్రం దాటి వెళ్ళేవంటే అంటమాన్సైయుంటుంది.

గిరీ: కాదు. అమెరికా. అమరలోకం గురించి విన్నారు కదా? దాన్నే ఇంగ్లీషులో అమెరికా అంటారు.

రామ: తెలుసులేవోయ్. ఆఫ్రికా, అమెరికా మేమూ చదూకున్నాం. కొలంబస్ కనిపెట్టేన్నాటికి అదొక అటవిక దేశం.

గిరీ: ఛీ, ఛీ! Dirty Indians. అమెరికాతో పోలిస్తే యిప్పుడు భారతదేశఁవే అటవికదేశం. అక్కడంతా ఇంగ్లీషులోనే మాట్లాడతారు. విన్నారా? ఇంగ్లీషులో. మంగలాళ్ళు, చాకలాళ్ళు, ఆఖరికి పాకీవాళ్ళు కూడా అక్కడ ఇంగ్లీషులోనే మాట్లాడతారు.

రామ: నిజఁవే?

గిరీ: ఆఁ! మరేంటనుకున్నారు? అక్కడ ముష్టివాళ్ళు కార్లలో తిరుగుతారు.

రామ: యేడిసినట్టే ఉంది. కారులో తిరిగేవాడు ముష్టివాడెలా గౌతాడు? నేను వెంకటేశం కాదు. నువ్వు చెప్పేదెల్లా నమ్మేయడానికి.

గిరీ: చెప్పేది వినండి. అడుక్కునే వాడు ముష్టివాడే కదా!

రామ: కారు కొనుక్కోగలిగినవాడు యెందుకడుక్కుంటాడూ? అక్కడ కార్లు కూడా ముష్టి వేస్తారా?

గిరీ: మీ అజ్ఞానం చూస్తే నవ్వొస్తోంది. ఓ గాడ్! సేవ్ దిస్ కంట్రీ! అంటే దేవుడా! ఈ దేశాన్ని రక్షించూ అని... అక్కడ పని చెయ్యకుండా చేతులు ముడుచుకు కూర్చునే వాళ్ళని ప్రభుత్వం పోషిస్తుంది.

రామ: ఏవిటీ! సోమరి వెధవల్ని పోషిస్తుందా? ఏడిచినట్టే ఉంది ఆ దేశం గొప్పతనం. అదదీ అల్లా చెప్పు. నీలాంటి సోమరి మనిషి ఊరుకాని ఊళ్ళో ఎలా బతుకుతాడు? పరాయి ప్రభుత్వం దగ్గర ముష్టెత్తుకుంటున్నావా?

గిరీ: మీరు మాటమాటకీ నన్ను అవమానిస్తున్నారు. మీ మీద నిజంగా పరువు నష్టం దావా వేస్తాను.

రామ: వెయ్యి చూద్దాం. ఆ కేసు పూటకూళ్ళమ్మ దగ్గర కొచ్చే బాగ చూస్తాను... అన్నట్టు నీకు తెలీదు కదూ? పూటకూళ్ళమ్మ 'లా' చదువుకుని మేజిస్ట్రేటుగా ఈ ఊళ్ళోనే పని చేస్తోంది. పరువు లేకుండా పరువునష్టం దావా వేసినందుకు నిన్ను జైల్లో పెడుతుంది.

గిరీ: యేవిటీ? పూటకూళ్ళమ్మ మెజిస్ట్రేటయిందా? అయితే, మీ బోటి వాళ్ళని వెనక్కి తోసేసి ఈ దేశం చాలా ముందుకే పోతోంది!.. సరే గానీ, మన ఊరు విశేషాలు చెప్పండి. మా అన్న లుబ్ధావధాన్లు బాగున్నాడా?..

రామ: ఆయన మా మావగారు.

గిరీ: ఏఁవిటీ? లుబ్ధావధాన్లు మీ మాఁవగారా?

రామ: అవును. మీనాక్షికీ, నాకూ చాలా కాలం క్రితమే వివాహమయింది.

గిరీ: వెధవ ముండని పెళ్ళి చేసుకున్నారా?

రామ: పెళ్ళి చేసుకుంటే వెధవ ముండెలాగౌతుందీ? నువ్వు బుచ్చమ్మను పెళ్ళి చేసుకోవాలనుకోలా? ఆ సౌజన్యారావు పంతులు నీకు అడ్డుపడ్డాడు. నా మెడకి మీనాక్షిని కట్టబెట్టే.......

గిరీ: ఆగిపోయారేం?.. ఇష్టం లేని పెళ్ళి చేసుకున్నారా? పాపం! అదిసరే గానీ, నా ప్రేయసి బుచ్చమ్మ ఎలాగుంది? కులాసాగా వుందా?

రామ: ఆ అమాయకురాల్ని నువ్వు ప్రేరేపించావు కదు? ఒక పెద్ద ఆఫీసరుతో లేచిపోయింది. ఆ లేచిపోయిన వాడ్ని పెళ్ళి చేసుకుని, హైద్రాబాదులో కాపరం చేస్తోందని విన్నాను.

గిరీ: ఓరా! ఏమి నా గొప్పతనం! ఈ దేశపు ప్రగతికి నేనూ ఒక మెట్టు కట్టానే!

రామ: నా మొహం! అది చేసిన వెధవ పనికి తట్టుకోలేక దాని తండ్రి అగ్నిహోత్రావధాన్లు పిచ్చాసుపత్రిలో చేరేడు.

గిరీ: అదేఁవిటీ? మ్యూజియంలో చేర్చవలసిన వాడ్ని పిచ్చాసుపత్రిలో చేర్చారా?... యింతకీ బుచ్చమ్మ అడ్రసు....

రామ: యిప్పుడు బుచ్చమ్మ సంగతి నీకెందుకు? ఎవరో అప్సరస నిన్నుంచుకుందన్నావు కద? ....

గిరీ: ఏ అప్సరసలూ బుచ్చమ్మ కాలిగోటికి కూడా సరిపోరు.

రామ: అలాగేం! అలాగైతే బుచ్చమ్మ కాలిగోళ్ళన్నీ కోసి పట్టుకుపో.

గిరీ: అది సరే గానీ, మాఁవాఁ! ఊళ్ళో మంచి ప్రశస్తమైన సాని ముండ ఎవతేనా ఉందేమో చెప్తురూ...

రామ: ఛీ, ఛీ! నాకు తెలీదు. ఇప్పుడు నేనా ఛాయలకైనా పోవటం లేదు.

గిరీ: ఏం? మీనాక్షి కొడుతుందనా?

రామ: ఏమిటీ? మీనాక్షి నన్ను కొడుతుందా! నీకెలా తెలుసు?... పచ్చి అబద్ధం.

గిరీ: పాపం! మీ తల బొప్పికట్టిందికదాని అడిగాను.

రామ: ఛీ, అది మీనాక్షి కొట్టినప్పుడు బొప్పికట్టలేదు... అసలు మీనాక్షి నన్ను కొట్టలేదు. ఇటువంటి పరాచికాలు నాకస్సలు నచ్చవు.

గిరీ: పోనీండి. మిమ్మల్ని తన కౌగిళ్ళలో ఉంచుకున్నందుకు మీనాక్షిని అభినందిస్తున్నాను. ఇంతకీ మీ శిష్యుడు వెంకటేశం ఏం చేస్తున్నాడు?

రామ: నువ్వు వాడికేదో మంత్రం నేర్పేవుట కదా? గాయత్రీమంత్రం వదిలేసి, నీ మంత్రం పట్టుకుని, వాడో పెద్ద పొలిటీషనై పోయాడు... ఏం మంత్రం నేర్పేవేమిటి?

గిరీ: చాలా సింపుల్. ఒకాడు చెప్పిందల్లా మహా బాగుందనడమూ, ఒపీనియన్ను ఎప్పుడెప్పుడూ ఛేంజి చేస్తూ ఉండడమూనూ! ఆ మహా మంత్రం పట్టుకునేగా, నేను అమెరికాని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలేస్తున్నదే! అది సరే, యిప్పుడు నా మధురవాణి యెక్కడుంది?

రామ: 'నా' మధురవాణి అంటున్నావు. అది నీ స్వంతమా?

గిరీ: పోనీ 'మన' మధురవాణి అనుకోండి.

రామ: అహాహా! అలాగననకు. ఎవరేనా వింటారు.. మధురవాణి సినిమాల్లో చేరి, లక్షలక్షలార్జిస్తోంది.

గిరీ: నిజంగా? దాని యడ్రసు మీ దగ్గరుందా?

రామ: ఏమిటి నీ ఉద్దేశ్యం. దాని పంచన చేరుదామనుకుంటున్నావేమో! పాత పరిచయస్తులెవర్నీ ఛాయలకూడా రానివ్వడం లేదు.... ఇంతకీ నువ్వుండే అమెరికాకి, ఎవరేనా రావచ్చునా?

గిరీ: ఏం, అలాగడుగుతున్నారు?

రామ: అక్కడా ఇక్కడ్లాగే ఉంటుందా?

గిరీ: ఇక్కడ్లాగ అస్సలుండదు. అదో కొత్త ప్రపంచం. ప్రపంచంలోని మేధావులంతా అక్కడికే చేరుతారు. అన్నిదేశాల వాళ్ళు అక్కడుంటారు.

రామ: అక్కడ అందరూ మేధావులే అయితే, నీబోటివాళ్ళు అక్కడేం చేస్తారూ? వాళ్ళకి కాళ్ళు కడిగి సేవ చేస్తారా?

గిరీ: అందుకు మీ బోటి వాళ్ళని తీసుకెడతాం. మన బార్బరస్ పీపుల్ మధ్య నేను పూజా పునస్కారాల్లేక బూజెక్కి ఉన్నప్పుడు నన్ను చూసేరు కనక అలాగంటున్నారు. అక్కడ నన్ను మహా మేధావిగా గుర్తించేరందరూ. హిందూ మతాన్ని చీరలుగానూ, భజనలుగానూ మార్చి అమెరికా వాళ్ళకి 'సేల్'లో పెట్టి అమ్మేస్తున్నాను.

రామ: వాళ్ళకి హిందూ మతం ఎందుకూ?

గిరీ: అదో వికారం. వికారాల్లేని వాళ్ళెక్కడా ఉండరు. డబ్బున్న వాడి వికారాల్ని cash చేసుకుంటే మన పబ్బం గడుస్తుంది.

రామ: ఓరి, నీ కడుపుపుడవా! ఈ ఆలోచన మహా బాగుంది సుమా! నన్ను కూడా తీసుకవెళ్ళకూడదూ? హిందూ మతాన్ని పొట్లాలుగా కట్టడానికి సాయపడతాను.

గిరీ: అందుకు ఇక్కణ్ణించే వచ్చిన వెర్రివాళ్ళు చాలామందే ఉన్నారక్కడ.. (తనలో) అన్నా, చేతికి చిక్కాడు కదా! వీణ్ణి వొదలకూడదు. (పైకి).. అయినా మీ బోటి ప్రతిభావంతుల్ని తీసుకవెడితే పుణ్యం వస్తుంది. తప్పకుండా తీసుకవెడతాను. కానీ, సొమ్ము ఖర్చవుతుంది.


INDO PAK GROCERIES

(An Indian Grocery Store in Parsippany Area)

FULL LINE OF INDIAN GROCERY

FRESH VEGETABLES EVERY WEEK

AND

VIDEO MOVIES: Telugu, Tamil, Hindi & Malayalam

OPEN SEVEN DAYS A WEEK

Store Hrs: Mon to Sat: 9.30 AM to 7.00 PM
Sun : 9.30 AM to 2.30 PM

GREEN HILL SHOPPING CENTER
C/O CARD & GIFT BOX
160 PARSIPPANY ROAD
PARSIPPANY, NJ 07054
(201) 887-4777



Sari Emporium

A UNIQUE SARI AND FABRIC STORE

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.

రామ: ఏమాత్రం ఖర్చౌతుందేమిటి?

గిరీ: ప్రస్తుతానికి పదివేలు రొఖ్ఖంగా ఇవ్వండి. American Embassy లో నాకు తెలిసినవాడు జాన్సన్ అని పెద్ద ఆఫీసరున్నాడు. వాడి చేతికిస్తే కార్యం సాధిస్తాడు.

రామ: ఎక్కినట్టేవుంది. నేనెవర్ననుకున్నావు. రామప్పంతుల్ని. అల్లాటప్పా అనుకున్నావేమో.

గిరీ: అందుకే, మీ తెలివి తేటల్కి గుర్తింపు లేకుండా ఈ మురికి కూపంలో పడి ఉన్నారు. అయినా, నాకోసం అడిగానా? మీరే కదా, ఎన్నిసార్లన్నా అమెరికా వస్తానని. అయినా, మీ పదివేలూ ఊరికేనా పోతుందా? తరువాత లక్షలార్జిస్తారు.

రాము: ఏమో!

గిరీ: మీరు అమెరికా దిగ్గానే మీ దగ్గరికి అమెరికాలోని పెద్ద పెద్ద కంపెనీల జాబితా ఒకటీ, అప్లికేషన్ ఫారం ఒకటీ పట్టుకుని, పేటర్సనో, రాబిన్సనో వస్తాడు. మీరు చెయ్యవలసిందల్లా మీకు నచ్చిన కంపెనీ పేరు ఎన్నుకోవడమూ, ఎన్ని లక్షల డాలర్లు జీతం కావాలో చెప్పడమే. ఆ ఆఫీసరు ఫారం నింపేసి మీ సంతకం పుచ్చుకుంటాడు. ఆ తరవాత మీరు చేయవలసిందల్లా పొద్దున్నే సంధ్యావందనం, గాయత్రీ పఠనమూనూ. మధ్యాహ్నం పురుషసూక్తం చదవాలి. సాయంత్రం మళ్ళీ సంధ్యావందనం, ఏవో కొన్ని భజన పాటలు. ఇవన్నీ మీకు పూర్తిగా రాకపోయినా, తప్పుల తడకలున్నా, తడుముకోకుండా చదివేస్తే చాలు. ఇప్పుడు పదివేలు ఖర్చు పెట్టడానికి వెనకాడుతే, రేపు లక్షల కొద్దీ డాలర్లు నష్టపోతారు. కావలసినవారు కనుక చెప్తున్నాను. ఈ విషయం ఇంకెవరికీ చెప్పకండి.

రాము: డాలర్లంటే, రూపాయలు కావే!

గిరీ: సరి! డాలరెక్కడా, రూపాయెక్కడా! డాలరంటే ప్రస్తుతం ముప్పై మూడు రూపాయలు. పదివేల రూపాయలంటే ముప్పై మూడు వందల డాలర్లు. అవి, మీకు అవసరమైన కాగితాలు టైప్ చేయించడానికే, అక్కడి పేపర్లో మీ పేరు వేయించడానికే తప్ప నాకు గానీ, జాన్సన్ కి గానీ అందులో రాగి దమ్మిడీ అక్కర్లేదు!

రామ: నీ పద్ధతి చూస్తుంటే నన్ను మునగచెట్టెక్కించేలాగున్నావు. నువ్వు చెప్పిందంతా నిజమైతే జనం ఇలాగుంటారా? వెర్రెత్తినట్టు ఆ జాన్సన్ గాడి ఆఫీసు మీదకి దండెత్తరూ? సంధ్యావందనానికేం వుంది? బారిక రావుడైనా నేర్చేసుకుంటాడు.

గిరీ: మీకు ఆ అనుమానం రావడం సహజమే. అయితే... అలాగ ఎవర్ని పడితే వాళ్ళని ఆ దేశానికి రానివ్వరు. ఆ దేశం వాళ్ళకి నమ్మకస్తుడైనవాడు, నాలాంటి పెద్దమనిషి, సిఫారసు చేస్తేనే గాని రానివ్వరు... మీరు బాగా ఆలోచించుకోండి. నేను సిగార్స్ కొనుక్కుని వస్తాను. ఆఁ... అన్నట్టు, నాదగ్గరున్న డాలర్ బిల్సే వున్నాయి. ఒక నూర్రూపాయల కాగితం వుంటే ఇవ్వండి. తరువాత మీకు నూరు డాలర్లిస్తాను.

రామ: తరవాతెందుకూ, ఇప్పుడే ఇయ్యి. అసలా డాలరనేది ఎలాగుంటుందో చూస్తాను.

గిరీ: (తనలో) వీడో కొరకరాని కొయ్య. (పైకి) ఆఁ. అన్నట్టూ ఒక పది రూపాయల బిల్లుంది నాదగ్గర. సిగార్స్ కది చాలు... మీరు ఆలోచించుకుంటూండండి... ఇప్పుడే వస్తాను..

రామ: ఏదీ... వెళ్ళే ముందు ఆ పేపరిలాగిచ్చి వెళ్ళు.

(పేపరు రామప్పంతులకిచ్చి గిరీశం వెళ్తారు.

రామ: (పేపరు తిరగేస్తూ) ఏఁవిటో వీడు చెప్తున్నది నిజమే అయితే తప్పకుండా ఆ దేశం వెళ్ళి రావలసిందే. నగలూ నట్రా కొనలేదని మీనాక్షి రోజూ సాధిస్తోంది. వాడు చెప్పినట్టు నిజంగా వాళ్ళు లక్షల్లక్షలిస్తే మీనాక్షికి నగలే కాదు, వాళ్ళింటా బంగారప్పు లోడుగు చెయ్యించేస్తాను. దాని కోటకి బంగారపు తాళం వేసేస్తాను. పదివేల రూపాయలు లేకపోలేదు. కానీ, గతంలో వాడు చాలా మోసాలు చేసినవాడు. వీడు చెప్పిందాంట్లో నిజం ఎంతవుందా అని ప్రశ్న... ఏఁవిటిదీ! ఈ గిరీశం గాడి పేరు పేపర్లో ఉందేఁవిటీ?

"కె. గిరీశం — అమెరికా నుంచి బహిష్కారం"... ఆఁ...

(అదే సమయంలో గిరీశం వస్తూ, ఆగిపోతాడు)

"గిరీశం అనే వ్యక్తి అనేక మోసాలు చేసిన కారణంగా, అతని ఆస్తిపాస్తులు జప్తు చేసుకుని, అమెరికా ప్రభుత్వం, అతనికి దేశ బహిష్కారం శిక్షగా విధించింది."

ఔరా! ఆషాఢభూతి! (అని నోరు తెరచి అలాగే నిలబడిపోతాడు)

గిరీ: డామిట్! కథ అడ్డం తిరిగింది.

(అని తెర వెనక్కి తప్పుకుంటాడు.)

---

రోడ్డు కడముగా నడుస్తున్న గొర్రెల మందను ఒక లారీ, ఒక సైకిలూ దాటుతున్నాయి. సైకిలు మీదనున్న మనిషి దిగకుండా, బాలెన్సు కాపాడుకుంటూ, పడకుండా వెళ్తూండటం చూసి, గొర్రెల కాపరి అన్నాడు: 'అంత కష్టంగా వెళ్లకపోతే, కొంచెం దిగి నడవకూడదుటండీ?'

'అంత పెద్ద లారీ డ్రయివరే దిగలేదు - నేను దిగాలా?' అన్నాడు సైకిలిస్ట్.

— కె ఏడుకొండలు, కానుమోలు


# ఉత్తర అమెరికా తెలుగు సంఘానికి
## పురజనుల ప్రాథమిక సూత్రాలు

4. రాజకీయ, సామాజిక వ్యవస్థలలో పాల్గొనాలి: మన భవిష్యత్తు కోసం, మన కుటుంబాలకు, మన యువతకు, ఈ దేశ రాజకీయ వ్యవస్థను గురించి తెలియజెప్పుటకు గట్టి ప్రయత్నాలు చేయాలి. సెనేటర్స్, కాంగ్రెస్‌మెన్‌ల వద్ద ఇంటర్న్‌షిప్స్‌కు ప్రయత్నించాలి.
5. అన్ని తెలుగు సంస్థలను ఈ సంఘంలో చేర్చాలి: దేశంలో అన్ని చోట్లలో వున్న తెలుగు కుటుంబాలకు, వ్యక్తులకు తెలుగు సంఘపు ఉద్దేశ్యములను తెలియజెప్పి వారిని ఈ ఉత్తర అమెరికా సంఘములోగానీ, దగ్గరలో వున్న తెలుగు సంస్థలలో చేర్పించాలి. వారి అభివృద్ధికై తగు పథకాలను ప్రవేశపెట్టాలి.
6. ఇప్పటి ఉత్తర అమెరికా తెలుగు సంఘపు కార్యక్రమాలను మరింత పటిష్టంగా రూపొందించి అమలులో పెట్టగలగాలి.

.. ఇంకా ఎన్నో.. ఎన్నెన్నో..

పై సూత్రాలను పాటించుటకు, ఆచరించుటకు

శ్రీ నల్లమోతు సత్యనారాయణ గారు

(TANA PRESIDENTIAL CANDIDATE, 1989-91)

(INSERTED BY COMMITTEE FOR ELECTION OF NALLAMOTHU SATHYANARAYANA FOR TANA PRESDENT




• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



**Message to Non-Resident INDIANS WORLDWIDE**

**YOU CAN EARN INTEREST ON NRI DEPOSITS IN INDIA**

**UPTO 17.92% PER ANNUM ON YOUR NON-RESIDENT RUPEE (NRE) DEPOSITS**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**UPTO 11.34% PER ANNUM ON FOREIGN CURRENCY NON-RESIDENT (FCNR) DEPOSITS**
(Yield for a 3-year deposit with reinvestment plan)

The deposits are:
- Repatriable.
- Free of income tax and wealth tax in India.
- Free of gift tax for gifts to close relatives.

There are various attractive schemes to suit individual needs.

For details and personalized service contact any of our nearest overseas branches or any of our 1701 branches in India.

Effective FCNR Rates From August 1, 1988 US$

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 1 Year | 9.50% | 9.73% |
| 2 Years | 9.75% | 10.49% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया Bank of India
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

Call for Further Information
Our Toll-Free Number: **1-800-232-2828**
(Outside New York)

HEAD OFFICE: Express Towers, Nariman Point, Bombay 400021, India.

IN U.S.A. and WEST INDIES contact:

**NEW YORK BRANCH**
277 Park Avenue
New York, NY 10172
(212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
555 California Street
Suite #4444
San Francisco, CA 94104
(415) 956-6326

**WEST INDIES BRANCH**
P.O. Box 694
Grand Cayman
Cayman Islands
West Indies

*Krishna Dama
Guest Columnist

# Filing Tips for Your 1988 Tax Return

Unless you have been hibernating or been away, you should all be aware that the filing deadline for your tax return is Monday April 17, 1989. The tax man, namely the IRS, as in the past will rigorously enforce this deadline with penalties, interests and other drastic measures which may include but is not limited to seizing bank accounts, putting liens on assets, etc. ---1st Tip- FILE EARLY. Your taxpreparer will love you and in addition to getting your refund earlier, you will not get into the April 17, "crunch time crisis" and will have less errors thus eliminating major headaches in the future, especially at an audit.

## WHO MUST FILE A RETURN

